17వ వసంతంలోకి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

అనంతపురం | శ్రీ సత్యసాయి

మంగళవారం | 18 జూన్ 2024 | పేజీలు 10



అమాత్యా..

## మా కష్టాలు కనవా?

'సత్య' వాక్ కోసం జనం ఎదురుచూపు

- సమస్యల సుడిగుండంలో ధర్మవరం
- నమ్మినందుకు గత ప్రభుత్వం నట్టేట ముంచేసింది
- న్యాయం కోసం బాధితులు ఏకరువు

ఎందరో మహానుబావులు..
అందులో ఒక్కరికే
మా వందనాలు ఆ ఒక్కరే
మంత్రి సత్యకుమార్ యాదవ్.
కష్టసుఖాలను తెలుసుకుని
మా కన్నీళ్లను తుడుస్తారనే
అచంచల విశ్వాసంతో ధర్మవరం నియోజకవర్గ ప్రజానీకం
హక్కున చేర్చుకుని ప్రజాప్రతినిదిగా గెలిపించుకున్నారు.
ఆ ప్రజాప్రతినిధిపై ప్రజలే కాదు
కూటమి నాయకత్వం కూడా
అంతే విశ్వాసంతో అమాత్య
పదవిని అప్పచెప్పారు.

ధర్మవరం మేజర్ న్యూస్

03



అనధికారిక భవంతుల యాజమానులు కోర్టు మెట్లు ఎక్కకుండా సరి చేసుకున్న వైనం

- రూ. కోట్లలో ప్రభుత్వ ఖజానాకు గండి
- మొత్తంగా మేసేసిన అధికారులు పాలకులు
- దర్యాప్తు, నిఘా సంస్థల ప్రమేయంపై అనుమా నాలు..

అనంత ప్లానింగ్‌లో

## కాసులు కురిపించిన ఛార్జ్‌షీట్లు!!

బస్టాండ్ సమీపంలో ఆరడుగుల మేర మరువంకను ఆక్రమించి బహుళ భవంతి ఏర్పాటు చేశారు వీటిపై చర్యలేవి.. వేసిన ఛార్జ్ షీట్ ఎక్కడ..



ఆఖరికి ఈ నగరపాలక టౌన్ ప్లానింగ్ విభాగాన్ని పూర్తి అవినీతి నిలయంగా మార్చేశారు. ఏ రకంగానూ వదలరు ఈ టౌన్ ప్లానింగ్ విభాగంలో అన్ని నిబంధనలతో భవన నిర్మాణం చేపట్టాలన్నా, ఏ నిబంధన లేకుండా, ప్రభుత్వానికి పైసా చెల్లించకుండా ఉత్త పుణ్యానికి కట్టుకోవాలన్నా, ఒక రకంగా అనుమతి తీసుకొని మరోరకంగా నిర్మించుకోవాలన్నా,



అనంతపురం నగరపాలక సంస్థలోని టౌన్ ప్లానింగ్ విభాగం అక్రమాలు, అవినీతికి కేరాఫ్ గా మారిపోతుంది. గడిచిన ఓ పది సంవత్సరాల నుండి నేటి వరకు కూడా ఈ విభాగాన్ని పలువురు పాలకులు, అధికారులు కామధేనువలె కంటికి రెప్పలా కాపాడుకోవాల్సింది పోయి సొంత లాభం కోసం, వ్యక్తిగత ఆస్తులు పెంచుకోవడం కోసం గొడ్డలితో కల్పవృక్షాన్ని మొదళ్ల వరకు కొట్టేసిన తీరుమాదిరిగా మొత్తంగా ఎవరికి వారే మేసేసిన సంఘటనలు ఎన్నో మరెన్నో...

n అనంతపురం కార్పొరేషన్, మేజర్ న్యూస్ -

04

## మంత్రి పయ్యావులకు ఘన స్వాగతం


రోడ్ షోలో మాట్లాడుతున్న మంత్రి పయ్యావుల కేశవ్

గుత్తి, మేజర్ న్యూస్ : రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కు సోమవారం టిడిపి శ్రేణులు ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి మొదటి సారిగా అనంతపురం జిల్లా విచ్చేసిన సందర్భంగా గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, తాడిపత్రి ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి, మడకశిర ఎమ్మెల్యే యంయస్ రాజు, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి, టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాధవ్, యం పి అంభిక లక్షినారాయణ, తెలుగుదేశం పార్టీ నాయకులు భారీగా తరలివచ్చి జిల్లా సరిహద్దుల్లో మంత్రికి పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. బాట సంకలమ్మ దేవాలయంలో మంత్రి పయ్యావుల కేశవ్ ఎమ్మెల్యేలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా గుత్తి పట్టణంలోని ఎన్టీఆర్, అంబేద్కర్, గాంధీ విగ్రహాలకు పూలమాలలు

02

మంత్రి సత్యకుమార్ యాదవ్

## నేడు ధర్మవరం రాక

భారీ ఎత్తున స్వాగతానికి సన్నద్ధమైన ఎన్డీఏ శ్రేణులు



ధర్మవరం మేజర్ న్యూస్ : రాష్ట్ర వైద్యఆరోగ్య కుటుంబ సంక్షేమ వైద్యవిద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తొలిసారిగా సొంత నియోజకవర్గం ధర్మవరానికి మంగళవారం రానున్నారు. రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత మొట్టమొదటి సారిగా నియోజకవర్గానికి రావడంతో ఎన్డీఏ కూటమి శ్రేణుల్లో నూతనోత్సాహం వెల్లువిరుస్తోంది. మంత్రి తిరుమల దర్శనానంతరం సోమవారం రాత్రికి అనంతపురంకు చేరుకుంటారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ తోపాటు టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ పరిటాల శ్రీరామ్లుతో కలిసి వస్తున్నందు వల్ల ఈ కార్యక్రమం అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. మంగళవారం ఉదయం అనంతపురం నుంచి రోడ్డు మార్గాన బతలపల్లి మండలం యర్రాయపల్లి వద్దకు మంత్రి సత్య కుమార్ యాదవ్, పరిటాల శ్రీరామ్ చేరుకుంటారు. అక్కడి నుంచి బారీ ఎత్తున వాహనాల ర్యాలీతో బత్తలపల్లి మీదుగా గొట్లూరుకు చేరుకుంటారు. అక్కడ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం బైకు ర్యాలీతో ధర్మవరం పట్టణంలోకి అడుగు పెడతారు. కదిరిగేటు వద్ద చేనేత విగ్రహానికి పూలమాల వేసి దిమ్మెల సంటర్మీదుగా, తేరుబజారుగా మీదుగా దుర్గమ్మ ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అక్కడి నుంచి కళాజ్యోతి సర్కిల్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అక్కడి నుంచి దుర్గానగర్ ఎదురుగా ఉన్న నూతనంగా నిర్మించిన ప్రభుత్వాస్పత్రి ఆవరణంలో మంత్రి చేతుల మీదుగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఎన్డీఏ కూటమి కార్యాలయానికి చేరుకుం టారు. ఇందు కోసం

మిగతా 03 ▸▸




వ్యవసాయంలో సమగ్ర నీటి యాజమాన్య

## పద్ధతులు పాటించాలి

– జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



అనంతపురం, మేజర్ న్యూస్ : వ్యవసాయానికి వాననీటిపై మాత్రమే ఆధారపడకుండా, సమగ్ర నీటి యాజమాన్య పద్ధతులు పాటించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, రైతులకు సూచించారు. సోమవా రం నగరంలోని పంగల్ రోడ్ లో ఉన్న ఏ ఎఫ్ ఎకాలజీ సెంటర్ లో నిర్వహించిన ప్రపంచ కరువు, ఎడారీ కరణ నివారణ దినోత్సవంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవలి సంవత్సరాలలో ఆనవాయితీగా వస్తున్న మీ భూములను బీడుగా ఉంచవద్దని, ఎడారీకరణ సంకేతాలను తిప్పికొట్టేందు కు కనీసం పశుగ్రాసం కోసం ఏదైనా పండించండి అని రైతులకు సూచించా రు. ఈ కారణాన్ని చేపట్టే ప్రభుత్వేతర సంస్థల కు అన్ని సహాయ సహకారాలు అందిస్తామ న్నారు. జిల్లాలో గత కొన్ని దశాబ్దాలు గా వర్షాలు తక్కువగా లేదా విపరీతంగా కురుస్తున్నాయన్నారు. వ్యవసాయ చెరువు లేదా మరేదైనా నీటి సంరక్షణ నిర్మాణం ఆవశ్యకతపై రైతు సమాజంలో అవగాహన కల్పించేందుకు ప్రతి

మిగతా 2లో

## ఘనంగా బక్రీద్ వేడుకలు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని బెలుగుప్ప, గుండ్లపల్లి, శ్రీరంగపురం, కాలువపల్లి, హనుమరెడ్డిపల్లి, ఆవులన్న, శిర్పి, ఎర్రగుడి తదితర గ్రామాలలో భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు మండల కేంద్రంలోని సోమవారం బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు వారి గ్రామాల్లో ఉన్న ఈద్గా కు వెళ్లి భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ముస్లిం సోదరులు ఒకరిని ఒకరు అలింగణం చేసుకొని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా మత పెద్దలు మాట్లాడుతూ ప్రవక్త ఇబ్రహీం చేసిన త్యాగాన్ని ఈద్ అల్ ఆదా లేదా బక్రీద్ అని అంటామని పండుగ సందర్భంగా ప్రవక్త ఇబ్రహీంను స్మరిస్తూ నిరుపేదలు మరియు పేద ప్రజలకు ఖుర్బానీ చేస్తామని, బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్ పండుగను జరుపుకున్న ముస్లింలు



విడపనకల్లు, మేజర్ న్యూస్ : విడపనకల్లు మండలంలో పెద్ద ఎత్తున బక్రీద్ పండుగ సంబరాలను ముస్లీంలు ఘనంగా జరుపుకున్నారు. ఈద్గా దగ్గరకి చేరుకొని మత పెద్దలు అయినటువంటి గురువు దగ్గర ఆశీర్వాదాలు తీసుకున్నారు. మండలంలోని గడేకల్, కొత్తకోట, విడపనకల్లు, పాల్తూర్, ఉండబండ, కొట్టాలపల్లి గ్రామాల్లో బక్రీద్ పండగ జరుపుకున్నారు. మసీదుల దగ్గర నుంచి ఈద్గా వరకు ర్యాలీగా బయలుదేరి అనంతరం ఈద్గాల్లో ప్రార్థనలు జరుపుకున్నారు.

## తిరుపతి జనసేన ఎమ్మెల్యే శ్రీనివాసులకు శుభాకాంక్షలు తెలిపిన జయరామిరెడ్డి



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : తిరుపతి శాసనసభ్యులుగా గెలుపొందిన జనసేన నాయకులు ఆరని శ్రీనివాసులను అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి, రాయలసీమ కో కన్వీనర్ కదిరి నియోజకవర్గం జనసేన నాయకులు ఎంపీటీసీ అమర్ కార్తికేయ లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందజేసి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.

## మంత్రి పయ్యావులకు స్వాగతం పలికిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రిగా పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారి అనంతపురం జిల్లాకు విచ్చేస్తున్న పయ్యావుల కేశవ్ కు స్థానిక తపోవనంలో ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్, టిడిపి నాయకులతో కలిసి టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి ఘన స్వాగతం పలికారు. మంత్రి కేశవ్ కు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## తాడిపత్రిలో యువకుడు దారుణ హత్య





తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణంలోని నందలపాడులో సోమవారం లాల్ బాషా అనే యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. వివరాల్లోకి వెళ్తే లాల్ బాషా అలియాస్ లాలు అనే యువకుడు టిడిపి వీరాభిమానిగా ఉన్నట్లు సమాచారం. ఇతను ప్రతిరోజు మెకానిక్ వర్క్ షాప్ వృత్తికి వెళ్లేవాడు. లాలు ఆదివారం రాత్రి వారి ఇంటి పై నిద్రిస్తూ ఉండగా గుర్తుతెలియని వ్యక్తులు విచక్షణారహితంగా గొంతు కోసి హతమార్చారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని హత్య జరిగిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్నారు. కేసు నమోదు చేసుకుని పోలీసులు పూర్తి దర్యాప్తు చేపడుతున్నారు.

# మంత్రి పయ్యావులకు ఘన స్వాగతం

▸▸ మొదటి పేజీ తరువాయి

వేసి నివాళులు అర్పించారు. అనంతరం గాంధీ కూడలిలో నందు రోడ్ షోలో మంత్రి మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో 14స్థానల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా మూప్పై సంవత్సరాల సుధీర్ఘ రాజకీయ అనుభవంలో ప్రజల అభ్యోన్నతకి ఎన్నో కష్టాలు, ఉద్యమాలు, పోరాటాలు చేశాము, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అశీస్సులతో తమను రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రిగా బాధ్యతలు అప్పగించారు. కాని తను రాష్ట్ర మంత్రిగా కాదు జిల్లా కూలీగా పని చేసి అభివృద్ధికి కృషి చేస్తానని అయన పేర్కొన్నారు. జిల్లాలో తాగునీరు, సాగునీరు రైతులకు ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు.

సాగునీరు, తాగునీరు అందించండి – ఎమ్మెల్యే జయరాం : గుంతకల్లు



నియోజకవర్గంలో తాగు నీరు, సాగు నీరు లేక ప్రజలు, రైతులు ఇబ్బందులు పడుతున్నారు, వాటి సమస్య పరిష్కారం కోసం సహకరించండని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మంత్రి పయ్యావుల కేశవ్ దృష్టికి తీసుకెళ్లగా అయన సానుకూలంగా స్పదించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గుమ్మనూరు నారాయణ, రవితేజ, నారాయణ స్వామి, యంకే చౌదరి, కేసి హరి, బండారు అనంద్, లాయర్ సోమ శేఖర్, శ్రీనివాసులు, గోవిందు, రాజేంద్రప్రసాద్ గౌడ్‌తో పాటు మాజీ సర్పంచ్‌లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్యవసాయంలో సమగ్ర నీటి యాజమాన్య పద్ధతులు పాటించాలి

▸▸ మొదటి పేజీ తరువాయి



సంవత్సరం ఏఎఫ్ ఎకాలజీ సెంటర్‌ను ఆచరిస్తున్నందుకు అభినందనలు తెలిపారు. వాటర్‌షెడ్ ప్రాజెక్టులు, ఫారం పాండ్ లు, గట్లపై సీడ్ డ్రిబ్లింగ్‌లో అనంతపురం జిల్లా ముందంజలో ఉందని, ఎ.ఎఫ్.ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ వై.వి.ని అభినందిం చారు. గత 4 దశాబ్దాలకు పైగా మల్లా రెడ్డి ఈ ప్రయత్నాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా జిల్లా అటవీశాఖ అధికారి వినీత్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి రైతుకు తమ పొలాల్లో సరిహద్దు మొక్కలుగా నాటేందుకు 100 మొక్క లు ఉచితంగా అందజేస్తామని తెలిపారు. టేకు, మహెూగని, గంధపుచెట్టు, ఎర్రచందనం మరియు చింతపండు మొక్కలు అటవీ శాఖ నర్సరీలలో అందుబాటులో ఉన్నాయని, రైతులు తమకు నచ్చిన వాటిని ఎవరైనా తీసుకోవచ్చన్నారు. ఎందుకంటే అవన్నీ కరువును తట్టుకోగల రకాలు అని ఆయన చెప్పారు. ఏ ఎఫ్ ఎకాలజీ సెంటర్, అనంతపురం జిల్లాలోని ఎనిమిది మండలాల్లో గత 40 సంవత్సరాలుగా నీటి సంరక్షణ ప్రాజెక్టులపై పని చేస్తోంది. కొన్ని వాతావరణ-తట్టుకోగల పంటలను మరియు ప్రదర్శన ప్లాట్లను ఉపయోగించి విత్తే నమూనాలను అభివృద్ధి చేసింది. సాంకేతికతను 25,000 ఎకరాలకు విస్తరించింది మరియు 30,000 మంది రైతులకు ఉపయోగపడింది. అనంతపురంలో 2023లో ఎన్నడూ లేని విధంగా జలకళా కరువు ఏర్పడిందని, ఈ ఏడాది జూన్‌లో 140 మిల్లీమీటర్ల వర్షం కురిసిందని, 515 మిల్లీమీటర్ల (విభజిత అనంతపురం జిల్లా) వర్షపాతం నమోదైందని, ఎ.ఎఫ్. ఎకాలజీ సెంటర్ రైతులకు 5,000 మందికి సహాయం చేశాయని డైరెక్టర్ వై.వి.మల్లా రెడ్డి తెలిపారు. వ్యవసాయ చెరువులు మరియు ఇతర నీటి సంరక్షణ నిర్మాణాల ద్వారా రక్షిత నీటిపారుదలని అందించడంలో ఉపయోగపడతాయన్నారు. ఈ సందర్భంగా అనంతపురంలోని ఆర్‌డిటి ఇన్‌క్లూజివ్ స్కూల్ గ్రౌండ్‌లో నీటి సంరక్షణ పద్ధతులు, పంటల పద్ధతులు, సహజ వ్యవసాయ పద్ధతులు, విభిన్న యాంత్రిక సమర్థవంతమైన వ్యవసాయ పనిముట్లతో కూడిన భారీ ప్రదర్శనను ప్రదర్శించారు. రైతులు తమ భూమిలో కనీసం ఒక ఫారం పాండ్ లేదా మరేదైనా నిర్మాణంతో నీటిని సంరక్షించాలని జిల్లా వ్యవసాయ అధికారిణి ఉమామహేశ్వరమ్మ కోరారు. త్వరలోనే వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో నిర్మాణాలను పరిశీలిస్తారని ఆమె తెలిపారు. ఎక్కువ బోర్లు తీయడానికి ఖర్చు చేయవద్దు, కానీ అలాంటి నిర్మాణాలలో పెట్టుబడి పెట్టండి అని ఆమె వారికి సలహా ఇచ్చింది, పెరుగుతున్న రైతుల ఆత్మహత్యలకుపరిష్కారమన్నారు. బెంగుళూరుకు చెందిన సే ట్రీస్ అనే ఎన్జీవో ఆంధ్రప్రదేశ్‌లో చెట్ల పెంపకాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తోంది మరియు దాని ప్రతినిధి మహీధర్ సమావేశంలో మాట్లాడుతూ ఎడారీకరణను ఆపడానికి వ్యవసాయ శాస్త్ర ప్లాట్‌లను ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. "కార్బన్ సీక్వెస్ట్రేషన్ ప్రాజెక్ట్‌ల కోసం ప్రైవేట్ రంగంలో కూడా నిధులు అందుబాటులో ఉన్నాయి, ఇక్కడ స్థానికంగా అనుకూలమైన పండ్ల చెట్లను నాటడం ప్రధాన దృష్టిగా ఉంది," మహీధర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి రత్నకుమార్, ఏపీఎంఐపీ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.రఘునాథరెడ్డి, నీటి సంరక్షణ నిర్మాణాల్లో పనిచేస్తున్న పలు ప్రభుత్వేతర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఆర్డీటీ క్షేత్రస్థాయి సిబ్బంది నిర్వహించిన కళాజాతా రైతులను ఆకట్టుకుంది.



## డ్రైనేజీ సమస్య

# పరిష్కరించండి మహాప్రభో

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం అయిన పుట్టపర్తి పురవీధులలో డ్రైనేజ్ నీరు పొంగిపొర్లుతోంది. సోమవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వెనక బాగాన ఉన్న ఒక కాలనీలో డ్రైనేజ్ నీరు రోడ్లపై పొంగి పొర్లి దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో ఆ కాలనీవాసులు మాట్లాడుతూ వర్షాకాలం వస్తే డ్రైనేజీ పొంగిపొర్లి ఒక్కొక్కసారి ఇళ్లలోకి కూడా చేరి దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. సంబంధిత అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకువెళ్లిన సమస్య పరిష్కరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షం నీరు చిత్రావతి నదిలోకి వెళ్లకుండా కొందరు అక్రమార్కులు అక్రమంగా కట్టడాలు కట్టడం వల్ల ఈ సమస్య వస్తుందన్నారు. గతంలో రెండు మూడు సార్లు ఇలాగే జరిగిందని సమస్య పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి తగు చర్యలు తీసుకొని శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నామన్నారు.

# పామిడిలో దొంగలు హల్ చల్

## పోలీసుల అదుపులో నిందితుడు



పామిడి, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మొదటి సారిగా జిల్లాకు వ స్తుండడంతో తెలుగు తమ్ముళ్లు స్వాగతం పలికేందుకు పెద్దఎత్తున పామిడి పట్టణానికి తరలివచ్చారు. తమ అభిమాన మంత్రికి స్వాగతం పలికేందుకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఒక్కసారిగా గుమికూడడంతో దొంగలు తమ చేతులకు పని పెట్టి హల్ చల్ చేశారు. బ్లేడ్తో గుంపులోని కొందరు కార్యకర్తల జేబులు కోసి డబ్బులు దొంగలించారు. మండలంలోని నెమళ్లపల్లి గ్రామానికి చెందిన సూర్యనారాయణ డ్రాయర్ జేబు కత్తిరించడంలో తొడకు బ్లేడు కాటు పడింది. దీంతో ఆయన అప్రమత్తం కావడంతో అప్పటికే కొన్ని నోట్లు కట్ అయ్యాయి. మరికొన్ని చోరీకి గురయ్యాయి. నిందితున్ని పట్టుకొని పోలీసులకు అప్పగించారు. విషయం తెలుసుకొని పలువురు తమ జేబులను, డబ్బులను పరిశీలించుకోగా మరో ఇద్దరు బాధితులు వెలుగులోకి వచ్చారు. పాళ్యం గ్రామానికి చెందిన ఆదినారాయణ రూ. 8600లు, కండ్లపల్లి గ్రామానికి చెందిన మనోహర్రెడ్డి రూ. 20వేలు, నెమళ్లపల్లి గ్రామానికి చెందిన సూర్యనారాయణ రూ. 20వేలు చోరీకి గురయ్యాయి. నిందితుడు పోలీసు స్టేషన్లో ఉన్నాడని తెలుసుకున్న తెలుగు తమ్ముళ్లు పోలీసు స్టేషన్ వద్ద ఆందోళన చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎస్ఐ రాజు సిబ్బందితో తగిన చర్యలు తీసుకున్నారు.

## ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కు అఖండ స్వాగతం



శెట్టూరు, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్‌కి అనంతపురం జిల్లా సరి హద్దుల్లో అఖండ స్వాగతం లభిం చింది. రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి సోమవారం జిల్లా సరిహద్దులైన గుత్తి మండలంలోని సుంకులమ్మ గుడి వద్దకు ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ చేరుకున్నారు. సుంకులమ్మ గుడి వద్ద కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, తాడిపత్రి ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, పెద్ద ఎత్తున ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పుష్పగుచ్ఛాలు అందించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సుంకులమ్మ గుడిలో అమ్మవారికి మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గుత్తి పట్టణానికి చేరుకోగా ప్రజా ప్రతినిధులు, నాయకులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. గుత్తి పట్టణంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి, ఎన్టీఆర్ విగ్రహానికి మంత్రి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## మంత్రి సత్యకుమార్ యాదవ్ నేడు ధర్మవరం రాక

▸▸ మొదటి పేజీ తరువాయి



ఎన్డీఏ కూటమిలోని టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభి మానులు ఉదయం 9గంటలకు గొట్లూ రు గ్రామానికి చేరుకుని సత్యకుమార్, పరిటాలశ్రీరామ్లకు స్వాగతం పలికి అక్కడి నుంచి ధర్మవరంలోని ఎన్డీఏ కూటమి కార్యాలయం వద్దకు చేరుకునే వరకు ర్యాలీ కొనసాగుతుందని శ్రేణులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్థలు, అబిమానులు ప్రతి ఒక్కరు బైకులలో వచ్చి ర్యాలీని జయప్రదం చేయాలని ఎన్డీఏ కూటమి శ్రేణులు కోరారు.

## మంత్రి పయ్యావుల కేశవకు
# ఘన స్వాగతం పలికిన కూడేరు ప్రజలు...
### మీ బిడ్డగా మీ అన్నగా ఉరవకొండ కూలీగా పని చేస్తా..

**గెలుపు కోసం కృషి చేసిన శ్రీధర్ చౌదరికి మండల టిడిపి నాయకులకు అభినందనలు తెలిపిన కేశవ్**

**మంత్రి కేశవ్, ఎంపీ అంబికాకు గజమాలతో సత్కారం**

**కూడేరు మేజర్ న్యూస్** : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారి ఉరవకొండ నియోజకవర్గం విచ్చేస్తున్న మంత్రి పయ్యావుల కేశవకు టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి ఆధ్వర్యంలో కూడేరు మండల కేంద్రంలో ఘన స్వాగతం లభించింది. తాను రాష్ట్రానికి మంత్రినైనా.. మీ బిడ్డగా మీ అన్నగా ఉరవకొండ నియోజకవర్గం కూలీగా నియోజకవర్గ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా పనిచేస్తానని కేశవ్ పేర్కొన్నారు. తన విజయం కోసం విశేష కృషిచేసిన టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, పలువురు టిడిపి నాయకులకు అభినందనలు తెలిపారు. తన విజయాన్ని ఉరవకొండ నియోజకవర్గ ప్రజలకు అంకితం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీధర్ చౌదరి ఆధ్వర్యంలో మంత్రి పయ్యావుల కేశవ్, ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ లను గజమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు మాజీ మండల ఎంపీపీ బ్రహ్మయ్య, మాజీ జెడ్పిటిసి రామచంద్రా, స్థానిక కుడేరు గ్రామపంచాయతీ సర్పంచ్ మీనుగాలలితమ్మ, చోళ సముద్రం సర్పంచ్ రమాదేవి, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ చోళ సముద్రం మురళి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా పెద్ద ఎత్తున పాల్గొన్నారు.







## అమాత్యా...
# మా కష్టాలు కనవా?

▸▸ మొదటి పేజీ తరువాయి

ఆ అమాత్యుడే సత్యకుమార్ యాదవ్. ఈయన ప్రజాక్షేత్రంలోకి అడుగుపెట్టినప్పటి నుంచి ఇప్పటివరకు సంచనాలకు మారుపేరుగా నిలిచారనడంలోఎటువంటి అతిశయోక్తి లేదు.

కేవలం 67 రోజులలో ఎమ్మెల్యేగా ప్రజల ఆశీస్సులతో గెలవడం అదే రీతిలో ఎన్డీఏ పెద్దల ఆశీస్సులతో అమాత్యపదవి చేపట్టి మొట్టమొదటి సారిగా తనపై విశ్వాసం ఉంచి గెలిపించిన సొంత నియోజకవర్గానికి అడుగెడుతున్నారు. ఆయన గెలుపుకు కీలక పాత్ర పోషించిన టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్తో కలిసి వైద్యఆరోగ్యశాఖ మంత్రిగా మంగళవారం నియోజకవర్గం లోకి అడుగుపెడుతున్నారు. వీరిద్దరికి బారీగా స్వాగతం పలకడానికి ఎన్డీఏ కూటమిలోని టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు అన్ని ఏర్పాట్లు చేశారు. వేలాది బైకులతో ర్యాలీ నిర్వహించి స్వాగతంపలకడానికి వేలాది మంది అభిమానులు తరలిరానున్నారు.ఇది నూతన మంత్రి సత్యకుమార్పై ఉన్న అబిమానానికి తార్కాణం.ఇదంతా ఒక ఎత్తైతే నమ్మి ఓట్లు వేసిన ప్రజల కష్ట, నష్టాలను తీర్చడం ఆ మంత్రికి కత్తిమీద సాములాంటిదే. గత ప్రభుత్వ హయాంలో వారి ఆగడాలు, దౌర్జన్యాలు, భూదందాలు, నష్టపోయిన బాదితులను ఓదార్చాల్సిన బాధ్యత ఆయనపై ఉంది. ఇదే కాకుండా నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా అనేక సంక్షేమ అబివృద్ధి కార్యక్రమాలపై దృష్టిపెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రదానంగా చేనేత, రైతు, తదితరుల సమస్యలపై దృష్టిసారించి ఆత్మహత్యలు లేని నియోజకవర్గాన్నితీసుకువస్తానన్న మాటను నిలబెట్టుకోవాల్సిన అవసరం ఆయన ముందుంది.ఇవే కాకుండా పలు దురాక్రమణలు, నిర్వాసితులకు పరిహారం అందిం చి ఆదుకోవాల్సిన అవసరం మంత్రి సత్యకుమార్యాదవ్పై ఉంది. అమాత్య ప్రజల కోసం నీవు తీర్చాల్సిన సమస్యలు చిట్టా ఇదిగో.....

- 1750 ఎకరాల విస్తీర్ణంగల ధర్మవరం చెరువు కొందరి దురాక్రమణ వల్ల అది కాస్తా వెయ్యి ఎకరాలకు తగ్గిపోయింది. వీటి వల్ల చెరువులో నీరు ఉన్న పూర్తి పంటకు ఉపయోగించుకోలేని పరిస్థితితలెత్తింది. దీంతో చెరువు ఆయకట్టుకింద ఉన్న వేలాది భూములు బీడులుగా మారిపోతున్నాయి. గత ప్రభుత్వ హయాంలోనే సాయి బాబా ఆలయ సమీపంలో దాదాపు వంద ఎకరాల దాకా కబ్జా చేసి వివిధ వ్యా పారాలకు అద్దెలకు ఇచ్చుకున్నపరిస్థితి ఏర్పడింది. చెరువు భూమిని ఆక్రమించిన కబ్జాదారులపై కొరడా ఝుళిపించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.
- పేదలకు అందాల్సిన ఎన్నో ఇంటి పట్టాలు గత ప్రభుత్వ హయాంలో ఆ పార్టీకి చెందిన కొందరు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిపోయాయి. దీంతో అసలైన పేదలకు ఇం టిపట్టాలు రాక ఇంకా ఎదురుచూపు తప్పడంలేదు. వాటిని పూర్తిగా విచారణ చేపట్టి ఆక్రమించిన ఇంటిపట్టాలన్నీ స్వాధీనం చేసుకుని అసలైన లబ్దిదారులకు అందజేసినప్పుడే నిజమైన పేదలకు లబ్ధిచేకూర్చినట్టు అవుతుంది.
- తుంపర్తి రోడ్డులో గల అత్యంత విలువైన స్థలాలను కొందరు కౌన్సిలర్లు, బడానాయకులు అక్రమించుకుని వ్యాపార సముదా యాలు ఏర్పాటుచేసుకుని అర్హులకు మొండిచెయి చూపారు. అటువంటి వారిపై దృష్టిపెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.
- పుట్టపర్తి రోడ్డులో దేవినర్సింగ్ హోం ఎదురుగా ప్లంబర్స్కు కేటాయించిన భూమిలో వైసీపీ నాయకులు పంచాయతీలు నిర్వహించి అక్కడ సెంటు రూ.50 లక్షలు విలువ చేసే స్థలాలను అధికారం మాటున లాక్కొని నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. వీటికి అడ్డుకట్టవేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.
- ప్రదానంగా ధర్మవరంఅంటే చేనేతకు ప్రసిద్ధి అటువంటి చేనేత పరిశ్రమ మనుగడ ప్రశ్నార్ధకంగామారుతోంది. పవర్లూమ్స్ దాటికి నేతన్నలు తట్టుకోలేక బలవన్మరణానికి పాల్పడుతున్నారు. ఇక్కడ ప్రధానవృత్తి చేనేతలను కార్మికులకు ప్రభుత్వ పరంగాచేయూత నిచ్చి మీరిచ్చిన హామీ మేరకు ఆత్మహత్యలు లేని చేనేత పరిశ్రమను తీసుకురావాల్సిన బాధ్యత మీపైనే ఉంది. చేనేత బ్యాంకుతోపాటు చేనేత క్లస్టర్, సబ్సిడీపై ముడిసరుకులు, పనిముట్లు, విరివిగా రుణాలు అందించడంద్వారా కొంతవరకు నేతన్నలను ఆదుకున్నవారవుతారు.
- వైసీపీ ప్రభుత్వ హయాంలోనే రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారు. ఏ ఒక్కవస్తువు కూడా సబ్సిడసీ రూపంలో ఇవ్వకుండా రైతులను తీవ్ర నట్టేట ముం చారు. దీంతో పంటలు సాగుచేసుకోవాలంటేనే రైతన్నముందుకు రాలేని పరిస్థితి ఉం ది. ప్రతి రైతు వ్యవసాయంపై ఆశక్తికల్గించేలా వారిని ప్రోత్సహించాల్సిన అవసరం మీపై ఉంది.
- ముదిగుబ్బ మండలంలోని జిల్లేడు బండ నిర్వాసిత రైతులకు పరిహారం అందిం చకుండా గత ప్రభుత్వం వేధింపులకు గురిచేసింది. ఇప్పటికి వందలాది మంది రైతులు పరిహారం అందక ఆర్థిక ఇబ్బందులుపడే పరిస్థితి. పరిహారం ఎంత ఇసు బిన్నామనేది చెప్పకుండా రైతుల భూములను స్వాధీనం చేసుకోవడం ఆ రైతుల్లో మరింత ఆగ్రహానికి గురిచేసింది. భూములు కోల్పోయిన రైతులకు పరిహారం అం దించడంలో అమాత్యుల వారు కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉంది.
- ముదిగుబ్బ పట్టణంలోని చుట్టు పక్కలప్రాంతాల్లో ప్రభుత్వ భూములను వైసీపీనాయకులు కబ్జాలు చేసి ఆక్రమించుకున్నారు. కోట్లలో విలువ చేసే ఆ భూమ ఎలను వెనక్కి లాక్కొని ప్రభుత్వ అబివృద్ధి కార్యక్రమాలకు వినియోగించాల్సి ఉంది.
- ముదిగుబ్బలో జనాభాను దృష్టిలో ఉంచుకుని 30 పడకల ఆస్పత్రిగా అప్గ్రేడ్ చేసి ప్రతి పేదకు సర్కారి వైద్యం అందించేలా చూడాల్సిన బాధ్యత మంత్రిపై ఉంది. అదేవిధంగా వైసీపీ నాయకులు కబ్జా చేసిన కబరస్తా స్థలాన్ని ముస్లీంలకు తిరిగి చెందేలా చూడాలని ముస్లీం సోదరులు కోరుతున్నారు.
- బత్తలపల్లిలోని బస్టాండ్ ఆవరణమంతా కబ్జాల పాలైంది. వాటిని పూర్తిగా విచారించి ఆ భూమిని స్వాధీనం చేసుకోవడం ద్వారా బత్తలపల్లి అభివృద్ధి కార్యక్రమాలకు ఆ భూమి అంతా ఎంతో ఉపయోగపడేపరిస్థితి ఉంది.
- మాజీ ప్రజాప్రతినిధి నియోజకవర్గంలోని చాలా చోట్ల వివాదాస్పద భూములలో కలుగజేసుకుని ఇరువురిని బెదిరించడం ద్వారా విలువైన భూములను అతితక్కువ ధరకే కొనుగోలు చేసి బారీ ఎత్తున ఆరోపణలు బాదితుల ద్వారా వ్యక్తమవుతోం ది.వీటిపై దృష్టిసారించి బాధితుల పక్షాన నిలబడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.
- మాజీ ప్రజాప్రతినిధి నియోజకవర్గంలోని చాలా చోట్ల వివాదా స్పద భూములలో కలుగజేసుకుని ఇరువురని బెదిరించడం ద్వారా విలువైన భూములను అతితక్కువ ధరకే కొనుగోలు చేసి బారీ ఎత్తున ఆరోపణలు బాదితుల ద్వారా వ్యక్తమవుతోం ది. వీటిపై దృష్టిసారించి బాధితుల పక్షాన నిలబడాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు కోరుతున్నారు.
- తాడిమర్రి మండలం మర్రిమాకులపల్లి భూ నిర్వాసితులకు గత ప్రభుత్వం కక్షకట్టి అందులో టీడీపీ సానుభూతిపరులకు పరిహా రం అందజేయకుండా అడ్డుకట్టవేశారు. ప్రస్తుతం భూములు కోల్పోయిన టీడీపీ నిర్వాసితులకు అండగా నిలబడాల్సిన బాధ్యత మంత్రి సత్యకుమార్ పై ఉంది.

**ముస్లీంలకు బక్రీద్ శుభకాంక్షలు తెలుపుతూ**

**రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం**

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్** : త్యాగానికి విశ్వాసానికి ప్రతీక అయిన బక్రీద్ పండుగ సందర్భంగా గుంతకల్లు నియోజకవర్గ శాసనసభ్యులైన గుమ్మనూరు జయరాం మరియు వారి సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి గుంతకల్లు పట్టణంలోని భాగ్యనగర్ ఈద్గా మసీదు నందు ముస్లిం సోదరుల ప్రత్యేక ప్రార్థనలు నిమిత్తం అందరితో అభివాదం చేసి వారికి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు



తెలియజేయడం జరిగింది. మరియు ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి రక్తదానం చేసిన వారికి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణ ముస్లిం మైనారిటీలు, తెలుగుదేశం ముస్లిం మైనారిటీ నాయకులు మరియు టీడీపీ సభ్యులు పాల్గొనడం జరిగింది.



# మోసాల ప్రభుత్వం పోయింది.. మాట నిలబెట్టుకునే నాయకుడొచ్చాడు

**ఇచ్చిన హామీల్లో ఐదింటిని ఒకే రోజు నెరవేర్చారు..**

**పేదలకు అన్నం పెట్టే క్యాంటీన్లను మూసివేయించిన రాక్షసుడు జగన్**

**ఇక అన్ని వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా పాలన ..**

**సమావేశంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత**

**అనంతపురం మేజర్ న్యూస్ :** ఐదేళ్ల పాటు కుట్రలు, కుతంత్రాలతో సాగిన మోసాల ప్రభుత్వం పోయిందని.. ఇప్పుడు మాట నిలబెట్టుకునే నాయకుడు వచ్చాడని మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురంలోని తన నివాసంలో టీడీపీ నాయకులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల ముందు చెప్పినట్టుగానే ఐదుకీలక హామీలు నెరవేరుస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు గారు ఐదు ఫైల్స్ పై సంతకాలు చేశారన్నారు. పదవీ బాధ్యతలు చేపట్టిన రోజు ఆయన హామీలు నెరవేర్చడం ప్రారంభించారన్నారు. ఇందులో నిరుద్యోగుల ఆశలను నెరవేరుస్తూ.. ఏకంగా 16,347 ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేసేలా మెగా డీఎస్సీపై సంతకం చేశారన్నారు. దీనిపై నిరుద్యోగులు ఎంతో హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో అత్యధికంగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసిన ఘనత కూడా చంద్రబాబుకే దక్కిందన్నారు. ఏటా డీఎస్సీ, జాబ్ క్యాలెండర్ ఇస్తామని హామీనిచ్చిన జగన్ రెడ్డి ఒక్క పోస్టు, ఒక్క క్యాలెండర్ ఇవ్వకుండా నిరుద్యోగులు, యువతను మోసం చేశారన్నారు. అలాగే ప్రజల భూములకు రక్షణ లేకుండా జగన్ రెడ్డి తీసుకొచ్చిన నల్ల భూహక్కు చట్టాన్ని రద్దు చేస్తూ చంద్రబాబు రెండవ సంతకాన్ని చేశారన్నారు. అప్రజాస్వామికంగా తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్టును అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దు చేస్తామని ఎన్నికల ప్రచారంలో చెప్పిన విధంగానే హామీ నెరవేర్చారన్నారు. ఇక అవ్వతాతలకు ఇచ్చిన హామీ మేరకు పింఛన్ మొత్తాన్ని రూ.3వేల నుంచి ఒకేసారి రూ.4వేలకు పెంచారన్నారు. 2019లో కూడా చంద్రబాబు పింఛను రూ.2వేలు చేశారన్నారు. ఇప్పుడు 66లక్షలమందికి నాలుగు వేల చొప్పున అలాగే ఏప్రిల్ నుంచే పెరిగిన పింఛను అమలుచేస్తామన్న విధంగా రూ.7వేలు ఇవ్వనున్నట్టు తెలిపారు. ప్రతి ఏటా ఎంతో మంది విద్యార్థులు డిగ్రీలు పూర్తి చేస్తున్నా.. ఉద్యోగాలు రావడం లేదన్నారు. వారిలో నైపుణ్య మెలకువలు పెంచే విధంగా నాల్గవ సంతకం నైపుణ్య గణన మీద చేశారన్నారు. వీరిలో ఎలాంటి నైపుణ్యాలు ఉన్నాయి? పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఎలాంటి నైపుణ్యాలు అవసరమో నైపుణ్య గణనద్వారా గుర్తిస్తామన్నారు. గతంలో పేదలకు 5రూపాయలకు నాణ్యమైన భోజనం అందించేం దుకు అన్నా క్యాంటీన్లను తీసుకొస్తే.. జగన్ రెడ్డి కక్ష పూరితంగా మూసివేయిం చారన్నారు. కానీ పేదల ఆకలిని గుర్తించిన చంద్రబాబు అన్నా క్యాంటీన్లను తెరిచే విధంగా 5వ సంతకం చేశారన్నారు. ఇన్ని రోజులు విధ్వంసాలతో సాగిన పాలన ముగిసిందని.. ఇక నుంచి ప్రజలు మెచ్చే విధంగా పాలన సాగుతుందన్నారు. ఈ సమావేశంలో కన్వీనర్ పంపు కొండప్ప, సర్పంచ్ తిరుపాల్ తదితరులు పాల్గొన్నారు.

# నా రాజకీయ జీవితం అనంత జిల్లా ప్రజలకు అంకితం...

**రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ**

**కల్లూరు గ్రామం నందు గజమాలతో ఘన స్వాగతం పలికిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ , ఎమ్మెల్యే బండారు శ్రావణి**



**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** నా రాజకీయ జీవితం అనంతపురం జిల్లా ప్రజలకు అంకితమని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ అన్నారు.రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మొట్టమొదటిసారి అనంతపురం జిల్లాలోకి విచ్చేసిన సందర్భంగా కల్లూరు గ్రామం నందు పయ్యావుల కేశవ్ కి శింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు శ్రావణి , దిసభ్య కమిటీ సభ్యులు ముంటి మడుగు కేశవరెడ్డి, ఆలం నర్సానాయుడు గజమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు కేశవ మాట్లాడుతూ... ఐదు కోట్ల మంది ప్రజలకు సేవ చేసే అవకాశం రావడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, ఆవుల కృష్ణయ్య, గేట్ కృష్ణారెడ్డి, ఇల్లూరి రామాంజనేయులు, మండల కన్వీనర్ పాండు, బాలకృష్ణ తెలుగుదేశం,జనసేన,బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




# కానరాని ఫీజుల పట్టిక...

## విద్యాహక్కు చట్టానికి కార్పొరేట్ తూట్లు...

**మెడికాన్, ఐకాన్, టెక్నో ఒలంపియాడ్ అంటూ**

**అధిక ఫీజులు వసూలు... చోద్యం చూస్తున్న విద్యాశాఖ అధికారులు**

**విద్యా సంవత్సరం ప్రారంభమైనా మొద్దు నిద్ర వీడని డీఈఓ కార్యాలయ వర్గాలు...**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్**

విద్యా సంవత్సరం 2024-25 ప్రారంభమైనా అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారులలో చలనం కనిపించడం లేదు. పేద మధ్య ఎగువ తరగతి వర్గాల తల్లిదండ్రులు తమ పిల్లలకు ఉన్నతమైన విద్యను అందించాలన్న సంకల్పమే ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు రాబడిగా మారింది. మెడికాన్, ఐకాన్, టెక్నో ఒలంపియాడ్ అంటూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు. విద్య హక్కు చట్ట ప్రకారం తప్పనిసరిగా పాఠశాలల్లో ఏ తరగతికి ఎంత ఫీజు వసూలు చేయాలో కచ్చితంగా ఫీజుల పట్టికను విద్యార్థుల తల్లిదండ్రులకు కనిపించే విధంగా ఏర్పాటు చేయాలి. అలా ఏర్పాటు చేయని పాఠశాలలపై జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఉన్న నారాయణ, శ్రీ చైతన్య, భాష్యం, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ తో పాటు అన్ని ప్రైవేటు కార్పొరేట్ విద్యాలయాల్లో ఎక్కడ ఫీజుల పట్టిక కనిపించదు.

మరి విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకున్నారా అంటే.. చేష్టలుడిగి చూడడమే విద్యాశాఖ అధికారుల వంతైంది. ప్రజలు కట్టిన పన్నుల ద్వారా వేలకు వేలు వేతనాలు తీసుకుంటున్నా.. ఎందుకు విద్యాశాఖ అధికారులు విద్యాహక్కు చట్ట ప్రకారం విద్యార్థుల పక్షాన నిలవడం లేదన్న ప్రశ్నలకు అవినీతి ఆరోపణలు సమాధానంగా వినిపిస్తున్నాయి. ప్రతి పాఠశాలలో తప్పనిసరిగా ఫీజుల పట్టిక ఏర్పాటు చేయడంతో పాటు అంతకుమించి ఒక్క రూపాయి అధికంగా వసూలు చేసిన కఠిన చర్యలు తీసుకోవాల్సిన విద్యాశాఖ అధికారులు ఇకనైనా చర్యలకు ఉపక్రమించకపోతే వారిపై వస్తున్నవి అవినీతి ఆరోపణలు కాదు అమ్యామ్యాలు తీసుకుంటున్నది వాస్తవమే అని భావించాల్సి వస్తుంది. మరి ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకుంటారా లేదా... కఠిన చర్యల ద్వారా చిత్తశుద్ధిని నిరూపించుకుంటారా.. లేక అవినీతి మరకలను అంటించుకుంటారా..?

### ఫీజు పట్టిక ప్రదర్శించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి...



ఫీజు పట్టికలో పాఠశాలల్లో ప్రదర్శించకుండా అధిక ఫీజులో వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై విద్యాశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల పట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తే ఆందోళనలో తీవ్రతరం చేస్తామని గోగుల మూర్తి హెచ్చరించారు.

**• గోగుల మూర్తి,**
**జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఐక్య విద్యార్థి**

### విద్యాశాఖ అధికారులు మొద్దు నిద్ర వీడాలి..



విద్య హక్కు చట్టానికి తూట్లు పొడుస్తున్నా.. విద్య శాఖ అధికారులు చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటు. విద్యా సంవత్సరం ప్రారంభమై రోజులు గడుస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల పట్టిక కనిపించడం లేదు. ఇప్పటికైనా విద్యాశాఖ మొద్దు నిద్ర విడాలని లేనిపక్షంలో ఐక్య విద్యార్థి ఉద్యమాన్ని నిర్మిస్తామని సిద్దు హెచ్చరించారు.

**• సిద్దు,**
**జనసేన భగత్ సింగ్ విద్యార్థి విభాగం**

# అనంత ప్లానింగ్‌లో కాసులు కురిపించిన చార్జ్ షీట్లు!!

▸▸ మొదటి పేజీ తరువాయి

ఇది కాకపోతే ప్రభుత్వానికి చెల్లించాల్సిన 14% పన్నులాంటి పెద్ద మొత్తాలు చెల్లించకుండానే భవన అనుమతులు పొందాలన్నా ఇక్కడున్న వారికి ఇవ్వాల్సింది ఇస్తే చాలు. వారం పది రోజుల్లో మీరు కావాలనుకున్న భవంతి ఆ విధంగానే అనుమతి మంజూరు అవుతుంది. అలా కాకుండా మేము నిబంధనలకు అనుగుణంగానే పోతామని ఎవరైనా సాహసిస్తే మాత్రం నెలల తరబడి కాదు సంవత్సరాలు తరబడి ఇక్కడ తిరగాల్సిందే. అది లెక్క అన్నట్లుగా ఓ పది సంవత్సరాలు కాలం నుండి వచ్చిన అధికారులు, పాలకులు వచ్చినట్లుగా దోపిడీపర్వం చేశారు. అనంత నగరానికీ నో ప్లానింగ్ అన్నట్లుగా ఓ హోదా పెంచారు. ఇలా చెప్పుకుంటూ పోతే చాలానే ఉన్నాయి...



ఛార్జ్ షీట్ వేసామని చెబుతున్న భవంతులు కొన్ని ఇవే... మేజర్ న్యూస్ దాచిన చిత్రాలు



కాసులు కురిపించిన ఛార్జ్ షీట్స్ గత పది సంవత్సరాల నుండి అనంత నగరపాలక సంస్థలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది నోటీసుల పేరుతో ఎలాంటి చర్యలు లేకుండా దోచుకున్నది కొంతైతే, చార్జ్ షీట్ బూచి చూపి కొల్లగొట్టింది రూ.కోట్లే. ఏ స్థాయిలో దోచుకున్నారు అంటే అప్పటినుండి ఇప్పటివరకు లెక్కలు లేవు. మీడియా వారికి మాత్రం వందలాది భవంతుల నిబంధనలు పాటించని యాజమాన్యానికి ఛార్జ్ షీట్‌తో తాట తీశామని చెప్పుకుంటున్న అప్పటి కమిషనర్లు ఇప్పటి కమిషనర్లు కూడా ఏ ఏ భవంతికి చార్జ్ సీట్ వేశారు? ఎంత మొత్తం కోర్టు ద్వారా వసూలు చేశారో చెప్పడానికి మాట రాదు. బాహ్య ప్రపంచానికి, పబ్లిసిటీకి మాత్రం చర్యలు తీసుకున్నామని చెబుతున్న అధికారులు ఏ ఒక్క దానిపై కూడా చర్యలు తీసుకోలేదని తెలిసింది. మొత్తానికి అందరూ కలిసి ఇది ఒక బూచిలా చూపి మొత్తంగా దోచేశారని సమాచారం. వారందరూ ఒక ఎత్తైతే ఆ అధికారిణి సపరేట్ నగరపాలక టౌన్ ప్లానింగ్ విభాగంలో గత పది సంవత్సరాల మధ్యలో పని చేసి భారీ అవినీతి, అక్రమాలకు పాల్పడిన వినయ ప్రసాద్ ( టిపిఓ ) అలివేలమ్మ ( టిపిఎస్ ) సాయి ప్రసాద్ ( టీవీఎస్) జాను ( టిపిఎస్ ), అప్పటి వారి గురువు, కమిషనర్ దోచుకున్నది అంతా ఇంతా కాదు... వీరంతా ఒక ఎత్తైతే అప్పటినుండి ఇప్పటివరకు కూడా అదే విభాగాన్ని అంటిపెట్టుకొని దొంగ చాటుగా ఉద్యోగంలోకి ఓ కమిషనర్ చొరవతో ( తండ్రి ఆరోగ్యం బాగున్న బాగోలేదని ఏపీలోనే ఎక్కడా లేనివిధంగా జూనియర్ అసిస్టెంట్ పోస్టింగ్), ఇది సరిపోదని జూనియర్ అసిస్టెంట్ అయిన బిల్డింగ్ ఇన్స్పెక్టర్ గా అప్పట్లోనే అవతారం. ఎంచక్కా పలుకుబడి ప్రయోగించే ఇక్కడ కూడా జూనియర్ అసిస్టెంట్ నుండి టిపిబివోగా మార్పు చేసుకున్న విధానం చూస్తే అప్పటి ఆ టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ రాముడును ఏ స్థాయిలో మాయ చేసారో, ఏపీలో ఎవరికీ లేని విధంగా ఈమెకు మాత్రమే ప్రత్యేకంగా జీవో తెచ్చి పెద్ద పీట వేశారట. ఉద్యోగమే దొడ్డి మార్గమని చెబుతుంటే, అలాంటిది టౌన్ ప్లానింగ్‌లో అధికారిగా ఉద్యోగం కల్పించిన తీరు చూస్తే ఈమె ఏ పాటితో ఎవరైనా ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ఏ ప్రభుత్వం ఉంటే ఆ ప్రభుత్వ పాలకుల భజన చేయడం, మరో ప్రభుత్వం రాగానే ఆపాలకులకే పాతర వేయడం ఈమెకు వెన్నతో పెట్టిన విద్య. వైసిపి ప్రభుత్వం ఓడిపోగానే టిడిపి తాజా ఎమ్మెల్యే ఆశీస్సుల కోసం తల్లి తరపునుండి బంధుత్వాన్ని పటిష్టం చేసి మళ్లీ ఇక్కడే తిష్ట వేయాలని చూస్తుందని తెలిసింది. ఇంత జరుగుతున్న దర్యాప్తు నిఘా సంస్థలు ఆ దిశగా విచారణ చేసి చర్యలు తీసుకోకపోవడంపై సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఈ ప్లానింగ్ అవినీతిలో వీరి ప్రమేయం కూడా ఏమైనా ఉందా అన్న అనుమానాలు లేకపోలేదు. అనంత అక్రమాల ప్లానింగ్‌ను అడ్డం పెట్టుకొని ఏ ఏ అధికారి, ఏ ఏ పాలకుడు ఏ స్థాయిలో దోచుకున్నారు.. ఎవరెవరు ఎంతెంత వెనకేసుకున్నారు.. అన్నది మాత్రం మేజర్ న్యూస్ మరో కథనంలో సమగ్ర వివరాలతో తెలియజేస్తుందని పాఠకులకు విన్నపం.



## ఐవైఎం సేవలు అభినందనీయం..

### - ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఐడియల్ యూత్ మూవ్మెంట్ అనంతపురం శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం సేవలు అభినందనీయమని అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు. సోమవారం బక్రీద్ సందర్భంగా ఐవైఎం ఆధ్వర్యంలో అనంతపురం నగరంలోని ఈద్గా మైదానం వద్ద రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపీ మాట్లాడుతూ ముస్లిం యువకుల్లో ధార్మిక చైతన్యంతో పాటు సమాజానికి ఉపయోగకరమైన సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయని అన్నారు. రక్తదానం అన్ని దానాలకంటే ఉత్తమని అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేయాలని ఆకాక్షించారు. ఐవైఎం రాష్ట్ర బాధ్యులు హబీబ్ మాట్లాడుతూ ఐవైఎం ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. యువకుల్లో ధార్మిక చైతన్యం నింపుతూ సేవా కార్యక్రమాలు చేపడుతూ ఉత్తమ సమాజ నిర్మాణానికి కృషి చేస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐవైఎం రాష్ట్ర నాయకులు హాజీపీరా, రహ్మంతుల్లా, నగర అధ్యక్షులు ఫిరోజ్, నాయకులు అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ గురుకులాలలో మిగిలిన సీట్లకు 20, 21 తేదీలలో రాత పరీక్ష

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం, శ్రీ సత్య సాయి జిల్లాలోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాలలో ఖాళీగా ఉన్న సీట్లను రిజర్వేషన్లను అనుసరించి ఈనెల 20 ,21 తేదీలలో రాత పరీక్ష ద్వారా భర్తీ చేస్తున్నట్లు జిల్లా కన్వీనర్ పిఎంకె సంగీత కుమారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు . జిల్లాలో 63 ఖాళీ సీట్లకు 1301 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. జూన్ 20న 6, 8 వ తరగతులకు, 21 వ తేదీన 7,9 వ తరగతులకు మధ్యాహ్నం 3 గంటల నుంచి 5.30 గంటల వరకు నిర్వహిస్తున్నామన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు హాల్ టికెట్లను ఇంటర్నెట్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవాలని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ప్రస్తుతం చదువుతున్న తరగతి కాకుండా పూర్వపు తరగతి పాఠ్యాంశాల ఆధారంగా పరీక్ష నిర్వహిస్తామన్నారు. 6 నుండి 9 వ తరగతులకు రాత పరీక్ష ఇంగ్లీష్ మీడియంలో తెలుగులో 20 మార్కులు, ఇంగ్లీషులో 20 మార్కులు, గణితం లో 20 మార్కులకు, సైన్స్ 20 మరియు సోషల్ స్టడీస్ 20 మార్కులకు గాను జవాబులను ఓఎంఆర్ షీట్లో గుర్తించాలని తెలిపారు. అనంతపురం, శ్రీ సత్య సాయి జిల్లాల విద్యార్థులకు నార్పల మండల కేంద్రంలోని జయసింహా చిల్డ్రన్స్ పార్క్ ఎదురుగా ఉన్న బీసీ బాలికల గురుకుల పాఠశాలలో పరీక్ష ఉంటుందన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు పరీక్ష సమయానికి ఒక గంట ముందే చేరుకోవాలని ఆమె తెలిపారు.

## చేనేత సమస్యలను పరిష్కరిస్తాం..

### - ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ధర్మవరం పట్టణంలో చేనేత సమస్యలను తప్పక పరిష్కరిస్తారని ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు 17వ వార్డులో చేనేత నాయకులతో పాటు ఇంటింటా వారు తిరిగి చేనేత సమస్య లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ఫిబ్రవరిలో నారా భువనేశ్వరి నిజం గెలవాలి అన్న కార్యక్రమంలో భాగంగా వారు చేనేత కుటుంబాలను పరామర్శించడం జరిగిందని అధికారంలోకి రాగానే వారికి అండగా ఉంటాం అన్న భరోసా ఇవ్వడం జరిగిందన్నారు. అందుకే మరోసారి వాటిలోని చేనేతలను కలవడం జరిగిందని, చేనేత కుటుంబాలను పరామర్శించి, వారి సమస్యలను తప్పక పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు చట్టా లక్ష్మీనారాయణ, పరిసే సుధాకర్, పురుషోత్తం గౌడ్, సంద రాఘవ, జింకా పురుషోత్తం, బీరే శ్రీనివాసులు, అధిక సంఖ్యలో చేనేత నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బక్రీద్ పర్వదిన వేడుకలు

### - ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

### ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కందికుంట

కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలోని ముస్లిం సోదరులు పవిత్ర బక్రీద్ పర్వదిన వేడుకలను సోమవారం భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకొన్నారు. పట్టణంలోని ఈద్గా మైదానంలో ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రార్థనల్లో ముస్లింలు వేలాదిగా పాల్గొన్నారు. ప్రార్థనలో పాల్గొన్న ముస్లింలు ప్రత్యేకం గా బక్రీద్ పర్వదినం గురించి మత పెద్దలు వివరిం చారు. బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతిరూపమని ముస్లింలు దానం (కుర్బని) చేయడం వల్ల అల్లా దీవెనలు ఉంటాయని, కుటుం బమంతా ఆయురా. రోగ్యాల, సుఖ సంతోషాలతో గడుపు తారని, ప్రతి ముస్లిం బక్రీద్ పర్వదినం సందర్భంగా తమకు తోచిన యం చేయాలని పిలు పునిచ్చారు. ఈ పర్వ దిన ప్రత్యేక ప్రార్థనల్లో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పాల్గొ న్నారు. అనంతరం ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే కందికుంట బక్రీద్ పర్వదిన శుభా కాంక్షలు తెలియజే శారు. ప్రార్థనల అనం



తరం ముస్లింలు ఒకరికొకరు ఆలింగనం చేసుకొని పర్వదిన శుభాకాంక్షలు తెలుపుకొ న్నారు. ప్రత్యేక ప్రార్థనల సందర్భంగా కదిరి డిఎస్పి శ్రీలత ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ట్రాఫిక్ ఆంక్షలు విధించి, ప్రార్థనలు



ముగిసిన అనంతరం మళ్లీ యధావిధిగా రాకపోకలను కొనసాగించారు. కార్యక్రమంలో ముస్లిం మతపెద్దలు సమీవుల్లా మౌలానా, షాహమీర్ ఖాద్రి, ముస్లింలు పాల్గొన్నారు.

## విఠోబాస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



పామిడి, మేజర్ న్యూస్ : పట్టణంలోని రంగసుభే ఫిర్కా భగవాన్ దాస్ విఠోబాస్వామి దేవాలయంలో సోమ వారం ప్రత్యేక పూజలు నిర్వహించా రు. ఏకాదశిని పురస్కరించుకొని స్వామి వారికి అభిషేకాలు, విశేష పూజలు చేపట్టారు. రుక్మిణి పాండు రంగ స్వామి వార్ల ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీలో ఉంచి ప్రాకారోత్సవం నిర్వహించారు. గోవిందనామ స్మరణలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. ఈ ప్రత్యేక పూజల్లో ఈఓ కృష్ణయ్య, ఆ ఆలయం అధ్యక్షులు టీటీ నాగభూషణం, కార్యదర్శి టీటీ శ్రీనివాసరావు, ఉత్తర్కార్ మంజునాథరావు, మున్నా, ఆర్ఎస్ లింగాధర్, ఆలయం అర్చకులు సూర్యనారాయణశర్మ, భావసార క్షత్రియ భజన మండలి అధ్యక్షులు మ ఎరలి సుందర్, నరేష్, మహిళా మండలి సభ్యులు, భక్తాదులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా బక్రీదు వేడుకలు

పామిడి, మేజర్ న్యూస్ : పట్టణంలో ముస్లిం మైనార్టీలు సోమవారం బక్రీదు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయాన్నే మసీదులలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకొని ఈద్ ముబారక్ అంటూ బక్రీదు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అన్ని గుణాల కన్నా దానగుణమే ఉత్తమమన్నాది బక్రీదు సారాంశమన్నారు. పండుగ సందర్భంగా ఖుర్బానీ ద్వారా పేదలకు ఆహారం వితరణగా ఇస్తారన్నారు. హజ్రత్ ఇబ్రహీం త్యాగ నిరతిని స్మరించుకుంటూ బక్రీదు పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం విశేషమని పలువురు ముస్లిం మైనార్టీలు పేర్కొన్నారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్...

### - టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి

అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : త్యాగానికి దానానికి ప్రతీక బక్రీద్ పండుగ అని తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి పేర్కొన్నారు. సోమవారం బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఆయన అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఉన్న ముస్లింకు ఈద్ ముబారక్ తెలిపారు. అల్లా ముస్లింలకు దానం చేసే అంత శక్తిని ఇవ్వాలని శ్రీధర్ చౌదరి ప్రార్థించారు.



### బిజెపి పేరుతో అక్రమ వసూళ్లపై

# విచారణ జరపండి

### - పోలీసుస్టేషన్లో బిజెపి నాయకుల ఫిర్యాదు

గోరంట్ల, మేజర్ న్యూస్ : బిజెపి నాయకుల పేరు చెప్పి ఎద్దుల వ్యాపారస్తుల నుండి అక్రమంగా వసూళ్లపై నిగ్గు తేల్చాలని సిఐ సుబ్బరాయుడికి బిజెపి నాయకులు ఫిర్యాదు చేయడం జరిగింది. వివరాల్లోకి వెళితే... గోరంట్లలో గత వారం గోరంట్లలో జరిగే ఎద్దుల సంతకు నిబంధనకు విరుద్ధంగా ఎద్దులను రవాణా చేస్తున్నారని, జిల్లా గో పరిపరక్షణ సమితి హరిలాల్ నాయక్ రవాణా చేస్తున్న వాహనాన్ని పట్టుకొని పోలీసు స్టేషన్లో అప్పగించడానికి గోరంట్లకు రావడం జరిగిందన్నారు. అయితే పట్టణంలో కొంతమంది ఓ పార్టీకి చెందిన నాయకులు ఇవి రైతుల్వి అని, తాము సర్దిచెబుతామని వదిలేయాలని ఆయనను కోరగా ఆయన ఆ వాహనాన్ని వారి వద్దే వదిలివేయడం జరిగిందన్నారు.
తదుపరి ఆ వాహనంలో ఎద్దులు తరలిస్తున్న వ్యక్తి నుండి ఒక నాయకుడి ఇంటిలో పంచాయతీ చేసి బిజెపి నాయకులకు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేసి వారి నుండి రూ.20వేలను వసూలు చేసినట్లుగా తమకు సమాచారం ఉందని, దీనిపై నిగ్గు తేల్చి అక్రమ వసూళ్లకు పాల్పడ్డవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఈశ్వర్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ బొట్లుశీనా, వెంకటాచలం, గంగాద్రితో పాటు ఇతరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ గంగమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ..



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కమ్మవారిప ల్లిలో శ్రీ గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం 5 రోజులు పాటు భక్తిశ్ర ద్ధలతో అంగరంగ వైభవంగా జరిగింది. వేద పండ తులు మంత్రాల ఉచ్చార ణతో వివిధ పూజలు, అగ్ని హోమాలు, అర్చ నలు, అభిషేకాలు మధ్య అమ్మవారి విగ్రహప్రతిష్ఠ కార్యక్రమం కన్నుల పండుగా జరిగింది. గ్రామస్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసా దాలు స్వీకరించా రు. గ్రామస్తులు మాట్లాడు తూ శ్రీ గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ కార్య క్రమం ఎంతో సంతో షంగా జరిగిందని, నేటి నుండి ఒక మండలం పాటు 41 రోజులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని, అనంతరం శాంతి పూజలు కై కార్యక్రమాలు నిర్వ హిస్తామని తెలిపారు. గ్రామస్తులు కలిసికట్టుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు భోజనం సదుపాయం ఏర్పాటు చేశారు.

# దయ్యాలు వేదాలు వల్లించకూడదు శంకర్‌నారాయణ

**– దాడులు చేసే సంస్కృతి వైసిపిదే : టిడిపి నాయకులు**



గోరంట్ల, మేజర్ న్యూస్ : తాము నీతివంతులమని ఏలాంటి అక్రమాలకు, దాడులకు పాల్పడలేదనిదయ్యాలు వేదాలు వల్లించినట్లుగా మాట్లాడరాదు శంకర్‌నారాయణ అని టిడిపి నాయకులు హెచ్చరించారు. నిన్నటి రోజున బుల్లేట్ బాబు ఇంటిపై టిడిపి, జనసేన నాయకులు దాడులకు పాల్పడ్డారని పెనుకొండ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే శంకర్‌నారాయణ తెలుగుదేశం నాయకులను విమర్శించడం జరిగింది. దీనిపై తెలుగుదేశం పార్టీ నాయకులు స్థానిక టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీ పార్టీ పుట్టుకే అక్రమాలు, అన్యాయాలు, దాడుల మీద పుట్టిందని, 2019 నుండి నేటి వరకు మీరు చేసిన అక్రమాలు, అన్యాయాలు దాడుల గురించి ఒక సారి ఆలోచించాలని వారన్నారు. మీకు అక్రమంగా సంపాదించిపెట్టాడని, డెకాయిట్ అయిన బుల్లేట్ బాబు వెనకేసుకురావడం మీకే చెల్లిందని, ఆయన, మీరు కలిసి ఎంత మందివి ఆస్తులను దోచుకున్నారో, ఎంతమందిపైన దాడులు చేశారో ప్రజలందరికి తెలుసునని, జనసేన నాయకుడిపై పట్టపగలు దాడి చేసినప్పుడు ఏమైనాయి ఈ నీతి మాటలు, అతని తల్లిని ద్విచక్రవాహనంతో గుద్ది చంపినప్పు ఏమైంది మీ యొక్క నీతి సూత్రాలని ప్రశ్నించారు. వెంకటరమణపల్లిలో అనేక మంది వడ్డేర్లపై మారుణాయుధాయులతో దాడి చేసింది మీకు కనపడలేదా, ప్రశ్నించిన పాపానికే ఇంటిలో వున్న టిడిపి, నాయకుడిపై దాడి చేయలేదా, మైనార్టీ మహిళపై దాడి చేయలేదా, ఈ విధంగా చెబితే మీ పాపాల పుట్ట చాలా వుందని తెలుగుదేశం, జనసేనపై లేనిపోని ఆభండాలు వేస్తే జాగ్రత్త అని హెచ్చరించారు. మీ మాజీల మధ్య పెనుకొండ నియోజకవర్గ ఇంచార్జ్ కోసం జరుగుతున్న పోరులో మీరు గెలుపొందడానికి లేనిపోని తేదేపా, జనసేనపై నిందలు వేస్తే తగిన మూల్యం చెల్లించుకుంటారని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వేదానరసింహప్ప, మండల కన్వీనర్ సోమశేఖర్, ప్రధాన కార్యదర్శి అశ్వర్థరెడ్డి, బాలకృష్ణ చౌదరి, ఉత్తమ్ రెడ్డి, నరేశ్, మాజీ సర్పంచ్ నిడుమామిడి, వేణుగోపాల్, నరసారాం, ప్రభాకర్, రామాంజినేయరెడ్డి, రాజారెడ్డి, హంపయ్య, నాగరాజు, శ్రీధర్, సుధాకర్ రెడ్డి, జయరాం, శ్రీనివాసులు, రామంజినేయరెడ్డి, గంగిరెడ్డితో పాటు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు



రొద్దం, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో ముస్లింలు బక్రీద్ వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఉదయాన్నే ముస్లింలు జామియా మసీదు వద్దకు చేరుకుని అక్కడి నుండి ముతవల్లి ఆధ్వర్యంలో ఊరేగింపుగా వెళ్లి ఈద్గా కట్ట వద్దకు చేరుకున్నారు. అహ్మద్ ఖాస్మి మౌలానా ఖురాన్ ను చదివి బక్రీద్ ప్రాముఖ్యతను తెలియజేశారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరినొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. స్థానిక ఎస్సై ఒలి బాషా బందోబస్తు ఏర్పాటు చేశారు.

## జూలై 13 నుంచి 7 శనివారముల వ్రతం..



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని శ్రీనివాస నగర్ (గుడ్డి బావి వీధి) లో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జూలై 13 వ తేదీ నుండి ఆగస్టు 31 వ తేదీ వరకు ఏడు శనివారంల వ్రతమును నిర్వహిస్తున్నట్లు అర్చకులు రాజేష్ ఆచార్యులు, ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు జగదీశ్వర ప్రసాద్, జింక రాజేంద్రప్రసాద్, చెన్నం శెట్టి శ్రీనివాసులు, చెన్నం శెట్టి రమేష్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏడు శనివారాల వ్రతం దేవాలయములో సామూహికంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తిగల మహిళలు దేవాలయములో అర్చకులకు గాని ఆలయ కమిటీ వారిని సంప్రదించవచ్చునని తెలిపారు. ఈ వ్రతమును ప్రతి సంవత్సరము నిర్వహించడం జరుగుతుందని, ఈ వ్రతం చేయడం వలన కుటుంబంలోని సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. పూజా సమయం ప్రతి శనివారం ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 9985245013 కు సంప్రదించవచ్చునని తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగ



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : ముస్లిం లు భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. చిలమత్తూరు అబూబాకర్ మజీద్ ఆవరణంలో ఈద్గా మైదానంలో జరిగిన ప్రార్థనలో ముస్లిం లు పాల్గొని సామూహిక ప్రార్థన చేశారు. ముస్లిం మత పెద్దలు బక్రీద్ పండుగ యొక్క విశిష్టతను తెలియజేశారు. త్యాగానికి ప్రతిగా బక్రీద్ పండుగ అన్నారు. తోటి మానవుల పట్ల ప్రేమతో మెలుగుతూ, పరమత సహనం పాటించాలని సూచించారు. బక్రీద్ అంటే బకర్ ఈద్ అనీ, బకర్ అంటే మూగజీవి, ఇది అంటే పండుగ అని తెలిపారు.

# స్కియాడ్‌కు నిధులు విడుదల చేయాలి

**–ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఎస్సీ,ఎస్టీలు ఉద్యోగాల్లో ఎంపిక కావాలంటే వెంటనే స్కియాడ్ కు నిధులు విడుదల చేసి ప్రారంభించాలని ఎస్సీ,ఎస్టీ సంఘాల జే,ఏ,సీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి పేర్కొన్నారు.సోమవారం నగరంలో మూతపడిన స్కియాడ్ సెంటర్ ను నిరుద్యోగులతో కలసి జే,ఏ,సీ ఆధ్వర్యంలో సందర్శించి సాకే హరి మాట్లాడారు. అనేక ఏళ్లుగా పోటీ పరీక్షలు,నైపుణ్యం శిక్షణ సదుపాయాలు కల్పించి ఎంతో మంది జీవితాల్లో వెలుగులు నింపిన స్కియాడ్ ప్రస్తుతం అందకారంలో శిథిలావస్థకు చేరుకోవడం బాధాకరమన్నారు. కోట్ల రూపాయల భవనాలు మొండి గోడలుగా దర్శనమిస్తున్నాయి. డీఎస్సీ,గ్రూప్ టూ ఉద్యోగ నియామక జాబితా ప్రభుత్వం విడుదల చేసిందని సంబరపడిన ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు సరైన శిక్షణ లేదని ఆందోళన చెందుతున్నారన్నారు.ఎస్కెయూ విసి వెంటనే స్పందించి స్కీయాడ్ కు నిధులు విడుదల నిరుద్యోగ ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలని కోరారు.పేదరికం,నిరుద్యోగంతో కొట్టమిట్టాడుతున్న దళిత,గిరిజన నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాలు పొందాలంటే స్కియాడ్ ను తెరిచే విధంగా చర్యలు చేపట్టి మెటీరియల్ అందజేయాలన్నారు. గతంలో కూడా స్కీయాడుకు నిధులు మంజూరు చేసి శిక్షణ సదుపాయాల కల్పించాలని పోరాటాలు చేశామని గుర్తు చేశారు. అదే బాటలో ఎస్కెయూ వైస్ ఛాన్సలర్ ను త్వరలో కలిసి స్కీయాడ్ తెరిచే వరకు పోరాడుతామన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు శివ,రాజశేఖర్. కుమార్. నరేష్.గోపాల్ జేఏసీ నాయకులు ధన తిమ్మప్ప.రామకృష్ణ.ఓబులేసు. ఈశ్వరయ్య.నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.





## భక్తిశ్రద్ధలతో బక్రీదు వేడుకలు..

ధర్మవరం మేజర్ న్యూస్ : పట్టణంలో బకీద్రు వేడుకలను సోమవారం ముస్లీంలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పట్టణ సమీపంలోని కేతిరెడ్డికాలనీలో గల ఈద్గా మైదానంలో ముస్లీంలు బక్రీదు పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లీం పెద్దలు, ముతవల్లులు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ ప్రార్థనలో ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్, ఎన్టీఆర్ ప్యాన్స్ రాష్ట్ర కన్వీనర్ ఎల్.నరేంద్రచౌదరిలు ముస్లీంలతో కలిసి ప్రత్యేకప్రార్థనలు చేశారు. అనం తరం ముస్లీయలను అలింగనం చేసుకుని ఈద్ ముబార్ తెలియజేశారు. ముస్లీంలు సంతోషంగా జీవించాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అనం తరం ముస్లీంలు, పిల్లలు ఒకరినొకరు అలింగనం చేసుకుని ఈదుబారక్ చెప్పుకున్నారు.

## కేజీబీవీలలో సీట్ల సంఖ్య పెంచాలి

**– బీసీ విద్యార్థి ఫెడరేషన్ నాయకులు**




ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కస్తూరి బా గాంధీ బాలిక విద్యాలయాలలో ప్రస్తుతం ఉన్న సీట్ల సంఖ్య కన్నా అద నంగా సీట్లను పెంచా లని బీసీ విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి నారాయణ స్వామి విలేకరుల సమావేశంలో ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ నిరుపేద బాలికలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కి చెందిన చిన్నారులు, అనాథ బాలికలకు, విద్యను అందించాలన్న ధ్యే యంతో ఏర్పాటు చేసిన కేజీబీవీ లలో ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 90 వేల మంది విద్యా ర్థులు చదువు కొనసా గిస్తున్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 352 కేజీబీవీ లలో విద్యార్థు లకు చదువుతోపాటు వసతి కల్పిస్తున్నార న్నారు. రానున్న విద్యా సంవత్సరం నుండి లక్ష మంది విద్యార్థులకు వసతి కల్పించేలా నూతన ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వారు కోరారు. ప్రస్తుతం ఆరవ తరగతి నుండి ఇంటర్ వరకు వసతి కల్పిస్తున్నారని రానున్న రోజులలో విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు కోసం డిగ్రీ వరకు అవకాశం కల్పిం చాలన్నారు. వీటితో పాటు భవిష్యత్తులో ఉపాధి పొందేలా పాలిటెక్నిక్, బీటెక్, ఇతర రంగాలకు చెందిన తరగతులు నిర్వహించి వారికి ఉపాధి పొందేలా అవకాశం కల్పించాల న్నారు. విద్యార్థులకు ప్రస్తుతం ఇస్తున్న ప్రోత్సాహక నగదును, వసతులను పెంచాలని వారు కోరారు

## మెగా రక్తదాన శిబిరంను విజయవంతం చేయండి

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని సాంస్కృతిక మండలిలో (మదీనా మసీద్ ఎదురుగా) ఈనెల 20వ తేదీ గురువారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు మెగా రక్తదాన శిబిరమును నిర్వహిస్తున్నట్లు బీరే శ్రీరాములు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇప్పటికే శ్రీ చౌడేశ్వరి దేవి సేవా సమితి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలను నిర్వహించడం జరిగిందని, రక్తదాతలందరూ కూడా తమ సహాయ సహకారాలతో రక్తదానం చేయడం నాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. రక్తదానం ఇచ్చుటలో అపూహలు పాల్పడవద్దని తెలిపారు. మీ రక్తదానం మరొకరికి ప్రాణదానమవుతుందని తెలిపారు. మీరిచ్చే రక్తదానం ఎంతోమందికి పునర్జన్మను ఇస్తుందని, ఆసక్తి కలవారు తమ రక్తాన్ని దానం చేయవలసినదిగా వారు కోరారు. ప్రస్తుతం రక్తదాన కొరత ఎక్కువగా ఉన్నదని, తల సేమియా వ్యాధులకు, గర్భిణీ, బాలింతలకు, ప్రమాదవశాత్తు గాయపడిన వారికి మీ రక్తం ఎంతో అవసరం ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరూ రక్తదానం పై అవగాహన చేసుకోవాలన్నారు. రక్తదానం చేయువారు సెల్ నెంబర్ 7330800483కు సంప్రదించాలని తెలిపారు.





## ఈద్గా మైదానంలో బక్రీద్ ప్రత్యేక ప్రార్థనలు

హిందూపురం మేజర్ న్యూస్:-బక్రీద్ సందర్భంగా సోమవారం హిందూపురం ఈద్గా మైదానంలో ప్రత్యేక ప్రార్థనల్లో ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో బక్రీద్ పండుగ జరుపుకొన్నారు. అదేవిధంగా శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు టీడిపి నాయకులు పట్టణ అధ్యక్షులు డి.ఈ.రమేష్ కుమార్, మాజి పట్టణ అధయక్షులు అమర్నాథ్,యస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి వెంకటరమణ,పార్లమెంట్ జిల్లా ఉపాధ్యక్షులు నబిరసూల్ ,ఇర్షాద్ , షబ్బీర్, జంషీర్ తదితరులు ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఇదే శుభ సందర్భాన్ని పురస్కరించుకుని స్థానిక మునిసిపాలిటీ పరిధిలోనీ తెలుగు దేశం పార్టీ 12 వ వార్డు కౌన్సిలర్ షేక్ రహమత్ బీ మాట్లాడుతూ ముస్లింల త్యాగనికి,ధర్మ నిబద్ధతకి ప్రతీక బక్రీద్ పండుగ అని, అత్యంత భక్తి శ్రద్ధలతో ఆనందోత్సాహాలతో' బక్రీద్ జరుపుకుంటున్న ముస్లింలకు ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## అక్కదేవతల ఆలయంలో పూజలు..



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలంలోని అల్లాపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న దాదిరెడ్డిపల్లి గ్రామ వెలసిన శ్రీ అక్క దేవతల ఆలయంలో హానే కళు చెందిన భాస్కర్ రెడ్డి, ప్రభావతి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. పూజల అనంతరం అమ్మవార్ల దర్శనం కోసం వచ్చిన అనంతరం వచ్చిన భక్తులు 250 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారని పూజారి వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమం లో తేజస్, హేమంత్ పాల్గొన్నారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్..



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: కరుణ, త్యాగం ప్రేమ లకు ప్రతీక బక్రీదు పండుగ. సోమ వారం బక్రీద్ ను పురస్కరిం చుకొని మండల వ్యాప్తంగా ఉన్న ముస్లింలు, ఈద్గాలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించు కున్నారు. మహమ్మద్ ప్రవక్త ప్రబోధించిన, త్యాగం, కరుణ, ప్రేమ తదితర వ్యాఖ్యలను మత పెద్దలు ప్రార్థిస్తూ బక్రీదు ప్రత్యేకతను వివరించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తనకున్న దానిలో కొంతమేరకు పేదలకు సహాయం అందించా లని సూచించారు. అనంతరం ఒకరిని ఒకరు బక్రీద్ శుభా కాంక్షలు తెలుపుకుం టూ, అలింగనం చేసుకున్నారు.

## ఘనంగా బక్రీద్ పర్వదిన వేడుకలు

నల్లమాడ, మేజర్ న్యూస్ : మండల వ్యాప్తంగా బక్రీద్ పండగ వేడు కలను సోమవారం ముస్లిం సోదరులు ఈద్గా మైదానాలలో ప్రార్థనలు జరిప పండగ వేడుకలు ఘనంగా నిర్వహించు కున్నారు. ఈ సంద ర్భంగానే చిన్న,పెద్ద అనే తేడా లేకుండా ఆ లింగనం చేసుకొని మతసామరస్యాన్ని చాటుకున్నారు. దాన ధర్మాలు నిర్వహించి తమకు ఉన్న దానిలో పేదలకు వస్త్ర దానం భోజనాలు ఏర్పాటు చేసి తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. నల్లమాడ లోని వివిధ మసీదుల నుం డి ర్యాలీగా వెళ్లి ఈద్గా మైదానంలో ప్రార్థన నిర్వహించారు. అదే విధంగా రెడ్డిపల్లి, వంకర కుంట, ఎర్ర వంకపల్లి, చారు పల్లి ,వేళ్ళమద్ది, గోపే పల్లి, కురుమాల, చౌటకుంటపల్లి, దొన్నికోట, పులగం పల్లి తదితర గ్రామాల లో ముస్లిం సోదరులు బక్రీద్ పర్వదిన పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఎటువంటి అవాం ఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేసారు.

# శ్రీ కృష్ణదేవరాయ విగ్రహ ఏర్పాటుకు ఎమ్మెల్యే కందికుంట భూమిపూజ

కదిరి, మేజర్ న్యూస్ : బలిజ సంఘం ఆధ్వ ర్యంలో పట్టణంలోని విద్యుత్ కార్యాలయం ఎదురుగా బైపాస్ రోడ్డుపై శ్రీకృష్ణదేవ రాయ విగ్రహ ఏర్పా టుకై సోమవారం కదిరి ఎమ్మెల్యే కంది కుంట వెంకట ప్రసాద్ చేతుల మీదుగా భూమిపూజ కార్య క్రమాన్ని నిర్వహిం చారు. సంఘ నాయకులు ఆహ్వానం మేరకు కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్ర సాద్ ముఖ్య అతిథిగా హాజరై.. ఎంఎల్ఏ చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయలు కేవలం బలిజ, కాపు సామాజిక వర్గానికి చెందిన వారే మాత్రమే కాకుండా భారతదేశం మొత్తం గర్వించదగిన, కీర్తించదగిన చక్రవర్తి అని, వారి పాలన సువర్ణ అక్షరాలతో లిఖించదగిన శకం అని తెలిపారు. శ్రీకృష్ణదేవ రాయలు తవ్వించిన చెరువులు, ఆనకట్టలు నేటికీ వేలాదిమంది రైతులకు నీరు అంది స్తున్నాయని కొనియా డారు. శ్రీకృష్ణదేవరాయ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ చేయడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో బ్లూ మూన్ విద్యా సంస్థల చైర్మన్,



బలిజ సంఘం నాయకులు మంచి శివశంకర్, జనసేన ఇంచార్జ్ భైరవ ప్రసాద్, బలిజ సంఘం అధ్యక్షులు రమేష్ బాబు, నాగరాజు, చింతా శ్రీనివాసులు, జనార్ధన్, రవీంద్ర, నాగేంద్రప్రసాద్, న్యాయవాది శివ శంకర్, మోహన్, కూటాల లక్ష్మన్న నాయకులు పాల్గొన్నారు.

## 20న ఉచిత వైద్య శిబిరం

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని శ్రీ సాయిబాబా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆలయ అవరణం లో ఈనెల 20న పౌర్ణిమ సంద ర్భంగా మదనపల్లి కి చెందిన శ్రీ వెంకటేశ్వర ఆస్పత్రి గుండె వైద్య నిపుణులు డాక్టర్ బాల కిషోర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరంను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో మధు మేహం, బిపి, ఈసీజీ, డి. ఎక్సరో, వంటి సేవలు ఉచితంగా చికిత్సలు చేయడం జరుగు తుందని పేర్కొన్నారు ఈ అవకాశాన్ని మండల ప్రజలకు సద్వని యోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## యువతి అనుమానాస్పద మృతి..

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలంలోని చౌడంపల్లి గ్రామానికి చెందిన వెంకటేష్ కుమార్తె ప్రమీల (20) అనే యువతి గ్రామ సమీపాన ఉన్న చెక్ డ్యాం నీటిలో పడి మృ తి చెందిందని, కుమార్తె మృతి అను మానాస్ప దంగా ఉందని తండ్రి ఎస్సై వంశీకృ ష్ణ కు ఫిర్యాదు చేశారు. కాగా ప్రమీల తరచు ఎక్కువగా ఫోన్ మాట్లా డుతుండగా తల్లిదం డ్రులు మందలించ డంతో ఈ నెల 16న సాయంత్రం 6 గంటల సమయంలో ఇంటి నుండి వెళ్లిపో యినట్లు తెలిపారు. ఎంతసేప టికి తిరిగి ఇంటికి రాక పోవడంతో చుట్టుప క్కల గాలించి నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సోమవారం గ్రామ సమీపంలోని మృతి చెంది ఉన్నట్లు కనుగొనడం జరిగిందని తెలిపారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వంశీకృష్ణ తెలిపారు.

## విశ్రాంత డ్రైవర్ నిజాయితీ

కదిరి, మేజర్ న్యూస్ : ఏపిఎస్ ఆర్టీసీ సంస్థ లో డ్రైవర్ గా పనిచేసి పదవీ విరమణ పొందిన పి.సుబ్బ రాయుడు సోమవారం నాడు ఉదయం వాకింగ్ కోసం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వెళ్లారు. ఆ సమయంలో విలువైన ఆండ్రాయిడ్ ఫోన్ లభించింది. అందులో వున్న ఫోటో ఆధారముగా నడకలో వున్న తోటి టీచర్ క్రిష్ణ మూర్తిని అడిగి వివరాలు సేకరించారు. ఈ ఫోన్ తలుపుల మండలం గుండు వారిపల్లిలో ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పనిచే స్తున్న మునిస్వామి గా తెలిసింది. వెంటనే అతనికి ఫోన్ ద్వారా కబురు పంపి, ఉద యపు నడక చేస్తున్న తోటి ఉద్యోగులైన హరిమోహన్, సురేం ద్ర,రమణ, రామచంద్ర ల సమక్షములో ముని స్వామికి విలువైన ఫోన్ ను సుబ్బరా యుడు అందించారు. సర్వీసులో వుండగా క్రమశిక్షణ,నిజాయితి కనబరచిన సుబ్బ రాయుడు పదవీ విరమణ పొందిననూ తన నిజాయితీ ని నిరూపించుకున్నారు. మరోసారి ఆర్టీసీ సంస్థ పేరును నిలబెట్టిరని అసిస్టెంట్ మేనేజరు హరి మోహన్ తెలి పారు. తన ఫోన్ ను తనకు ఇచ్చిన సుబ్బరాయుడికి టీచర్ మునిస్వామి ధన్యవాదములు తెలియజేశారు.



## ఎమ్మెల్యే కందికుంటకు ముస్లింల శుభాకాంక్షలు..



కదిరి, మేజర్ న్యూస్ : బక్రీద్ పర్వదినం సందర్భంగా సోమ వారం పట్టణంలోని ఈద్గా మైదానంలో ముస్లింలు ప్రార్థనలు నిర్వహించారు. ఈ ప్రార్థనలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పాల్గొన్నారు. ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్‌కు శుభా కాంక్షలు తెలియజే శారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఈ నాయక్, ఏంయన్.ఖతాబ్ , అల్తా ఫ్ రజ్జు, అలీ, హబీబ్, బిస్కెట్ బాబా ఇతర ముస్లిం లు ఉన్నారు.

## ఆర్థిక సాయం అందించిన వైసిపి నాయకులు బత్తల హరిప్రసాద్

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని రాగన్నగారి పల్లికి చెందిన మధన్ రెడ్డి బెంగుళూరులో రోడ్డు ప్రమాదంలో గాయ పడిన విషయం విదిత మే. ఫేస్ బుక్ ద్వారా విషయం తెలుసుకున్న వైఎస్ఆర్సీపీ రాష్ట్ర బీసీ విభాగం ఉపాధ్య క్షులు డాక్టర్ బత్తల హరిప్రసాద్ రూ. 25 వేలు ఆర్థిక సాయం అందించినట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. వైద్య ఖర్చులు నిమిత్తం స్పందించిన బత్తల హరిప్రసాద్ ను పలువురు అభినంది స్తున్నారు.

## మొక్కుబడి తీర్చుకున్న టిడిపి నాయకులు

తనకల్లు, మేజర్ న్యూస్ : మండలం లోని బాల సముద్రం గ్రామం జంబులింగేశ్వర స్వా మికి సోమవారం మొ క్కును తెదేపా నాయకులు తీసుకున్నారు. కదిరి ఎమ్మెల్యేగా కందికుంట వెంకట ప్రసాద్ విజయం సాధిస్తే 101 కొబ్బరికాయలు కొట్టి ముక్కు చెల్లించుకుంటామని స్వామివారికి మొక్క కొన్నట్లు నాయకులు తెలిపారు. మేరకు కందికుంట వెంకటప్రసాద్ ఎమ్మెల్యేగా విజయం సాధించారని దీనితో 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కలు తీర్చుకున్నట్లు టిడిపి జిల్లా టిడిపి బీసీ సెల్ ఉపాధ్యక్షుడు సోంపాలెం నాగ భూషణ పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయి, ఐదు సంవత్సరాలు కష్టాలు నష్టాలు ను భరించలేని ప్రజలు ఆ పరమశి వునికి మొక్కుబడిని చెల్లించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుగిడే చంద్ర, క్లస్టర్ ఇంచార్జ్ పీజీ మల్లికార్జున, వేణు గోపాల్ నాయుడు, బాగేపల్లి అశోక్, బూత్ కన్వీనర్ వెంకట రమణ, కోరే ఆదినా రాయణ, శంకరప్ప, గణేష్, కొట్టి నాగ భూషణం, జమ్ము గంగులప్ప, గొర్లయప్ప, పీజీ కిష్టప్ప ఇతర నాయకులు పాల్గొన్నారు.



# అడుగడుగునా జన నీరాజనం..

## - రాష్ట్రానికి మంత్రినైనా జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కూలీగా పని చేస్తా..
## - రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్

అనంతపురం మేజర్ న్యూస్ : రాష్ట్రానికి మంత్రినైనా అనంతపురం జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కూలీగా పని చేస్తానని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. సోమవారం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అనంతపురం జిల్లా సరిహద్దుల్లో అఖండ స్వాగతం లభించింది. రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి జిల్లా సరిహద్దులైన గుత్తి మండలం లోని సుంకులమ్మ గుడి వద్దకు ఆర్థిక శాఖ మంత్రి చేరుకున్నారు. సుంకులమ్మ గుడి వద్ద మంత్రికి అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనా రాయణ, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, తాడిపత్రి ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, సింగన మల ఎమ్మెల్యే బండారు శ్రావణి, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, పెద్ద ఎత్తున ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పుష్పగుచ్ఛాలు అందించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సుంకుల మ్మ గుడిలో అమ్మవారికి మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గుత్తి పట్టణానికి చేరుకోగా ప్రజా ప్రతినిధులు, నాయకులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. గుత్తి పట్టణంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి, ఎన్టీఆర్ విగ్రహానికి మంత్రి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ



సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లా ప్రజల కష్టాలు, కన్నీళ్లు, బాధలు తుడవడానికి తనకు భగవంతుడు ఎంత శక్తినిస్తే అంత శక్తిని ఉపయో గించి జిల్లా బాగు కోసం పనిచేస్తానన్నారు. తనను నమ్మి ఆర్థిక శాఖ మంత్రి పదవిని కేటాయిం చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తమనే నమ్ముకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు, ఉమ్మడి జిల్లాలో 14 సీట్లను గెలిపించిన ప్రజల నమ్మకానికి మించి పని చేస్తామన్నారు. ఆర్థిక శాఖ మంత్రిగా అత్యంత కీలకమైన బాధ్యతలను మోయాల్సిన పరిస్థితి ఉందని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పని చేస్తామని పేర్కొన్నారు. జిల్లాను, రాష్ట్రాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టించేందుకు ఎమ్మెల్యేలు, మంత్రులు చిత్తశుద్ధితో పనిచేయడం జరుగుతుందన్నారు. జిల్లాకు అవసరమైన తాగు, సాగు అందించేందుకు నిరంతరం పాటుపడతా



మన్నారు. దారి పొడుగునా ప్రజలు, నాయకులు చూపించిన అభిమానానికి ధన్యవాదాలు తెలిపారు. గుత్తి పట్టణం నుంచి పామిడి, కల్లూరు, అనంతపురం, కూడేరు మీదుగా ఉరవకొండ వరకు దారి పొడుగునా పూలమాలలు, గజమాలలతో నాయకులు, ప్రజలు మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు.



# కార్గిల్ విజయ్ దివస్ ఆర్మీ బైక్ యాత్రను ప్రారంభించిన కలెక్టర్



అనంతపురము మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని పోలీస్ ట్రైనింగ్ కాలేజీలో సోమవారం ఉదయం కార్గిల్ విజయ్ దివస్ రజత్ జయంతి మహోత్సవ్ – 2024 సందర్భంగా ఇండియన్ ఆర్మీ అధికారులు చేపట్టిన పాన్ ఇండియా మోటార్ సైకిల్ దక్షిణ ప్రాంత (డి5 మోటార్ సైకిల్) యాత్రను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ కు కార్గిల్ విజయ్ దివస్ మోటార్ సైకిల్ క్యాప్, మెమెంటో ను ఆర్మీ అధికారులు లెఫ్టినెంట్ కల్నల్ మనోజ్ కుమార్ నాయర్, కెప్టెన్ ఆదర్శ్ జన్మేదా లు అందించి కలెక్టర్ ను గౌరవ పూర్వకంగా సన్మానించారు. కార్గిల్ విజయ్ దివస్ రజత్ జయంతి మహోత్సవ్ –2024 ఉత్సవాలలో భాగంగా ఇండియన్ ఆర్మీ ఆర్టిల్లరీ విభాగం డైరెక్టర్ జనరల్ ఆధ్వర్యంలో దేశం నలుమూ లల నుండి ఆర్మీ అధికారులు చేపట్టిన పాన్ ఇండియా మోటర్ సైకిల్ దక్షిణ ప్రాంత యాత్ర ధనుష్కోడి నుండి బెంగళూరు మీదుగా అనంతపురం జిల్లాకు ఆదివారం సాయంత్రం చేరుకోగా, అనంత పురం నుంచి జమ్మూ కాశ్మీర్ లో ద్రాస్ లో ఉన్న కార్గిల్ వార్ మెమోరియల్ చేరుకునే ఇండియన్ ఆర్మీ అధికారులు చేపట్టిన పాన్ ఇండియా మోటార్ సైకిల్ దక్షిణ ప్రాంత (డి5 మోటార్ సైకిల్) యాత్రను జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ సోమవారం ఉదయం జెండా ఊపి మోటర్సైకిల్ యాత్రను ప్రారంభించారు. ఆర్మీ మోటార్ సైకిల్ యాత్ర సోమవారం సాయంత్రానికి హైదరాబాద్ చేరుకుని, నాగపూర్, గ్వాలియార్, ఢిల్లీ మీదుగా జమ్మూ కాశ్మీర్ ద్రాస్ లో ఉన్న కార్గిల్ వార్ మెమోరియల్ కు జూలై 26 లోపు చేరుకుంటుంది. ఈ సందర్భంగా అనంతపురము జిల్లా నుండి కార్గిల్ ప్రాంతంలో ఆర్మీ విధులు నిర్వహించిన మాజీ సైనికులు ఉమా మహేశ్వ రరావుతో పాటు మొత్తం నలుగురు మాజీ సైనికులను జిల్లా కలెక్టర్ డా.వినోద్ కుమార్, లెఫ్టినెంట్ కల్నల్ మనోజ్ కుమార్ నాయర్, జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి. తిమ్మప్ప, కెప్టెన్ ఆదర్శ్ జన్మేదా తదితరు లు కార్గిల్ విజయ్ దివస్ బ్యాడ్జ్ లతో సన్మానం చేసారు. అనంతరం, మాజీ సైనికులు, ఎన్సీసీ విద్యార్థులతో కార్గిల్ విజయ్ దివస్ ఆర్మీ మోటార్సైకిల్ యాత్ర జవాన్లతో జిల్లా కలెక్టర్ గ్రూప్ ఫోటో దిగి యువతలో స్ఫూర్తిని నింపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ మన భారత దేశ సరిహద్దులో 25 సంవత్సరాల క్రితం మన ఆర్మీ అధికారులు, జవాన్లు ప్రాణాలకు తెగించి పోరాడి, ప్రాణాలు సైతం పోగుట్టుకుని మన దేశానికి కార్గిల్ యుద్ధ విజయాన్ని అందించారని, కార్గిల్ విజయ్ దివస్ ఈ జూలై 26 తో రజతోత్సవం జరుపుకుంటుందని..కార్గిల్ విజయ్ దివస్ ఆర్మీ మోటార్సైకిల్ యాత్ర ఇన్చార్జ్ లెఫ్టినెంట్ కల్నల్ మనోజ్ కుమార్ నాయర్, కెప్టెన్ ఆదర్శ్ జన్మేదా, జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి. తిమ్మప్ప, మాజీ సైనికులు మాట్లాడుతూ ఇండియన్ ఆర్మీ మోటార్ సైకిల్ దక్షిణభారత యాత్ర ధనుష్కోడి నుండి ప్రారంభమై..మధురై, కోయంబత్తూర్, బెంగళూరు మీదుగా ఆదివారం అనంతపురం చేరుకున్నామని, సోమవారం ఉదయం 6:30 గంటలకు జిల్లా కలెక్టర్ పిటీసీ స్టేడియం నుండి ఫ్లాగ్ ఆఫ్ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, మాజీ సైనికులు, అలాగే ఎన్సీసీ అధికారులు, స్టూడెంట్స్, ట్రాఫిక్ సీఐ నారాయణ రెడ్డి, కార్గిల్ మోటార్ సైకిల్ యాత్ర సమన్వయ అధికారి సుబేదార్ సిద్దప్ప, జిల్లా సైనిక సంక్షేమ అధికారి కార్యాలయ సిబ్బంది గిరీష్, బాబా , అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి రాష్ట్ర అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపిన రాయల్ మురళి

అనంతపురం మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా నియమితులైన గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ యాదవ్‌కి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి రాయల్ మురళి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
పెనుకొండ ఇన్‌చార్జ్, పెనుకొండ టౌన్,
పెనుకొండ రూరల్, పరిగి, చెన్నె కొత్తపల్లి,
యల్లనూరు, పుట్లూరు, యాడికి
పెద్దపప్పూరు, నార్పల

# బక్రీద్ సందర్భంగా పటిష్ట బందోబస్తు : జిల్లా ఎస్పీ

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్: బక్రీద్ పండుగ సందర్భంగా మసీదులు, ఈద్గాల వద్ద పటిష్ట బందోబస్తు సోమవారం బక్రీద్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఏటువంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుం డా, పోలీసు అధికారులు ముందస్తు భద్రతా చర్యలు చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా మసీదులు, ఈద్గాల వద్ద జిల్లా పోలీస్ అధికారులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. కదిరి, హిందూపురం, ధర్మవరం, పెనుగొండ పట్టణ ప్రాంతాలలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు.

ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కాకుండా తగిన చర్యలు చేపట్టారు. ఈ రోజు జిల్లా వ్యాప్తంగా అన్ని ఈద్గాలు, మసీదుల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ముస్లింలు బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రశాంతమైన వాతావరణంలో ప్రార్థనలు నిర్వహించుకునే విధంగా స్థానిక పోలీసులు తగిన బందోబస్తు ఏర్పాట్లు చేశారు.



## జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తాం

### - రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్..



పామిడి, మేజర్ న్యూస్ : కరువుకు నిలయమైన అనంతపురం జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తానని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి మొదటిసారిగా అనంతపురము జిల్లాకు విచ్చేస్తు న్న పయ్యావుల కేశవు సోమవారం పామిడిలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి, బాణాసంచా పేల్చి ఘనంగా స్వాగతం పలికారు. ఎద్దులపల్లి రోడ్డు లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి తెలుగు తమ్ముళ్లుకు అభివాదం చేశారు. అనంతరం బహిరంగసభలో ఆయన మాట్లాడారు. గతంలో ఉరవకొండ నియోజకవర్గంలో ఉన్నప్పుడు మీలో ఒకడిగా భావించి ఎమ్మెల్యేగా గెలి పించారని, ప్రస్తుతం గుంతకల్లు నియోజకవర్గంలో మీరున్నా మీ ఎమ్మెల్యేగానే ఉం టానన్నారు. రాష్ట్రానికి మంత్రినైనా అనంతపురం జిల్లాకు కూలీనేనన్నారు. అనంత జిల్లాను అన్ని రంగాల్లో రాణించేలా తగినచర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడుయాదవ్, గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ప్రభాకర్ చౌదరి, మాజీ జడ్పీటీసీ దాసరి లక్ష్మికాంతమ్మ, మాజీ ఎంపీటీసీలు బొల్లు శ్రీనివాసరెడ్డి, జింకల సంజీవకుమార్, మాజీ సర్పంచులు శ్రీనివాసులు, రమేష్ నాయక్, నార్త్ కెనాల్ ఎద్దులపల్లి డిస్ట్రిబ్యూ టరీ ప్రెసిడెంట్ ప్రతాప్రెడ్డి, నాయకులు రంగస్వామియాదవ్, పత్రా శ్రీనివాసులు, సునీల్, ప్రతాప్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వజన ఆస్పత్రి వద్ద అన్నదానం..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : రాధ అనే ఆమె అనుకున్న పని జరగడంతో నిత్య సురభి చారిటబుల్ ట్రస్ట్ పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో అనంతపురం సర్వజన ఆస్పత్రి వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ట్రస్ట్ చైర్ పర్సన్ నిర్మల మురళి తెలిపారు. నిత్య సురభి గోమాతకు మొక్కులు తీర్చుకోవడం ద్వారా అనుకున్న పని జరిగిందని రాధా పేర్కొన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు చిరంజీవి, నిర్విఘ్న, శిరీష్, వీర, సౌదామని, సుబ్రహ్మణ్యం, ఓబుళపతి, నల్లప్ప, జగన్నాథ్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అప్పులు బాధ తాళలేక రైతు ఆత్మహత్య



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : పంట సాగుకు చేసిన అప్పులు ఎలా తీర్చాలో మనస్థాపానికి గురై పురుగుమందులు సేవించి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని కాలువపల్లి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు మేరకు కాలువపల్లి గ్రామానికి చెందిన కురుబ ఎర్రిస్వామి( 35) తనకున్న 5 ఎకరాలు బోరుబావు కింద బ్యాడికి మిర్చి, వేరుశెనగ తదితర పంటలు సాగు చేసి సాగు చేసిన పంటలు దిగుబడి రాకపోవడంతో దాదాపు 20 లక్షలు వరకు అప్పులు చేశారన్నారు. రుణదాతల ఒత్తిడి తాళలేక ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు సేవించి అపస్మారక స్థితిలో పడి ఉండడంతో అది గమనించిన బంధువులు హుటాహుటిన అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందాడని వైద్యులు తెలిపారు. మృతుడు ఎర్రి స్వామి కి భార్య ప్రియాంక ఉన్నారు

## అనారోగ్యంతో టీడీపీ కార్యకర్త మృతి

### -నివాళుర్పించిన పరిటాలశ్రీరామ్, టీడీపీ నాయకులు



ధర్మవరం మేజర్ న్యూస్ : పట్టణంలోని శ్రీలక్ష్మీ చెన్నకేశవపురంకు చెందిన టీడీపీకార్యకర్త గంజిగడ్లచెన్నకేశవ (45) అనారోగ్యంతో సోమవారం మృతిచెందాడు. ఈవిషయం తెలుసుకున్న ధర్మవరంనియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, టీడీపీపట్టణ అధ్యక్షుడు పరిసేసుధాకర్, 24,25 వార్డుల టీడీపీ అధ్యక్షులు భీమినేని ప్రసాద్ నాయుడు, మాదవరెడ్డిలు చెన్నకేశవభౌతికాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను ఓదార్చి టీడీపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## మంత్రి కేశవ్ కు స్వాగతం పలికిన పావురాల శేఖర్

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రిగా పదవి బాధ్యతలు స్వీకరించి అనంతపురం జిల్లాకు తొలిసారి విచ్చేస్తున్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి



పయ్యావుల కేశవ్ ను ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటప్రసాద్ తో కలిసి మాజీ కార్పొరేటర్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పావురాల శేఖర్, గుర్రం నాగభూషణ తదితర టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. మంత్రి కేశవ్ కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆలయ అభివృద్ధికి కృషి చేస్తాం - గుమ్మనూరు ఈశ్వర్

పామిడి, మేజర్ న్యూస్ : పట్టణంలోని భోగేశ్వరస్వామి దేవాలయం అభివృద్ధికి తమవంతు సహాయ సహకా రాలు అందజేస్తామని గుంతకల్లు శాసనసభ్యులు, మాజీ మంత్రి గుమ్మనూరు జయరాం తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ పేర్కొన్నారు. స్థానిక భోగేశ్వరస్వామి దేవాలయంలో సోమవారం సాయంత్రం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో చేపట్టిన అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఆలయాల అభివృద్ధిలో తమ కుటుంబం ముందుంటుందని తెలియజేశారు.

### గుమ్మనూరు ఈశ్వర్‌కు రజకుల సత్కారం

పట్టణంలోని పెన్నానది ఒడ్డున దోబీఘాట్లో సోమవారం సాయంత్రం రజకులు గుంతకల్లు శాసనసభ్యులు, మాజీ మంత్రి గుమ్మనూరు జయరాం తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ ను రజకులు ఘనంగా సత్కరించారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ను నిలబెట్టుకున్నందుకు రజకులు హర్షం వ్యక్తంచేశారు. ఉతికిన బట్టలు ఆరబెట్టు కునేందుకు షెడ్డు నిర్మించాలని కోరడంతో హామీ ఇచ్చారు. షెడ్డును నిర్మించినం దుకు వారు ఆనందం వ్యక్తంచేశారు. పెండింగ్లో ఉన్న ప్రహరీని నిర్మించాలని కోరారు. చెత్తాచెదారం వేసుకునేందుకు పెద్ద డస్ట్బిన్ ను కూడా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

### కంపచెట్లు తొలగింపునకు శ్రీకారం..

మండలంలోని గ్రామీణ ప్రాంతాల రోడ్లకు ఇరువైపులా గల కంపచెట్లు



తొలగించేం దుకు గుంతకల్లు శాసనసభ్యులు, మాజీ మంత్రి గుమ్మనూరు జయరాం తనయ డు గుమ్మనూరు ఈశ్వర్ శ్రీకారం చుట్టారు. మండలంలోని నెమళ్లపల్లి గ్రామం వద్ద సోమవారం సాయంత్రం కంపచెట్లు తొలగించేందుకు భూమిపూజ నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ప్రభాకర్ చౌదరి, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, విభిన్న ప్రతిభావంతుల జిల్లా అధ్యక్షుడు అప్పన్నగారి కుమార్, మాజీ కౌన్సిలర్ చెన్నవరం మహబూబ్ బాషా, టీడీపీ నాయకులు ఆర్ఆర్ రమేష్, మంజునాథరావు, ముసలిరెడ్డి, రఫీ, బొమ్మామోహన్ కృష్ణ, శ్రీరాములు, సుంకప్ప, తిమ్మప్ప పాల్గొన్నారు.

## త్యాగాన్ని చాటేదే బక్రీద్ పర్వదినం



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : అల్లా పట్ల అచంచల విశ్వాసము, త్యాగ గుణము, ఇతరుల పట్ల సేవాభావము, పవిత్రత, దయ గుణా ల నిలు వెత్తు ప్రతీక బక్రీద్ పండుగ అని మత పెద్దలు పేర్కొన్నారు. ముస్లింలకు అత్యంత పవిత్రమైన బక్రీద్ పండుగ సంద ర్భంగా సోమవారం మండల వ్యాప్తంగా ముస్లిం మైనారిటీలు అత్యంత భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండగను, ప్రత్యే క ప్రార్థన నిర్వ హిం చారు. ప్రార్థనల అనంతరం ఒకరి కొకరు ఆలింగనం శు భాకాంక్షలు తెలుపు తున్నారు. పట్టణం లోని వందలాదిమంది ముస్లిం సోదరులు స్థానిక ప్రార్థనా మంది రాలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిం చారు. బక్రీద్ పండుగ విశేషాలను, ప్రాము ఖ్యతను మత పెద్దలు వివరించారు. ఈ ప్రపంచంలో అన్ని మతాలు సమానమని ఎవరి సాంప్రదాయ సంస్కృ తి, ఆచారాల మేరకు మత విశ్వాసాలను పాటించడం జరుగు తుం దన్నారు. ఇతరుల పట్ల స్నేహపూర్వకంగా, విదేశాలకు చోటు లేకుం డా ఐకమత్యం తో సహజీవనం సాగిం చాలన్నారు. భగవంతునిపై ఒక భక్తుడికి గల అచంచల విశ్వాసానికి ప్రతీక బక్రీద్ అన్నారు. భగవంతునిపై నమ్మ కంతో సొంత బిడ్డను బలివ్వడానికి ముందు కొచ్చిన పవిత్ర దినాన్ని ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు బక్రీదుగా నిర్వహించు కోవడం జరుగుతోంది అన్నారు.

## ఎమ్మెల్యే దగ్గుపాటికి శుభాకాంక్షలు తెలిపిన సామాజికవేత్త రచయిత కేఎండి అలీఖాన్ ..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం శాసనసభ్యులుగా గెలుపొం దిన దగ్గుపాటి ప్రసాద్ ను సామాజికవేత్త ప్రముఖ రచయిత కే ఎం డి అలీ ఖాన్ సోమవారం ఎమ్మెల్యే కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అలీ ఖాన్ కు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపి, ఆలిం గణం చేసుకున్నారు. అనంతపురం అభివ ృద్ధిలో దగ్గుపాటి ప్రసాద్ ముద్ర చిరస్థాయిగా నిలిచిపోతుందని అలిఖాన్ పేర్కొన్నారు.



## రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కు అపూర్వ స్వాగతం

### - పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపిన తెదేపా, భాజపా, జనసేన పార్టీ శ్రేణులు

ఉరవకొండ, మేజర్ న్యూస్ : ఏపీ రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మాత్యులు పయ్యావుల కేశవ్ కు నియోజకవర్గ కేంద్రం ఉరవకొండ పట్టణములో తెదేపా, భాజపా, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు. రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం తొలిసారిగా సోమవారం సాయంత్రం సొంత నియోజకవర్గానికి చేరిన మంత్రి పయ్యావుల కేశవ్ కు తెదేపా నాయకులు, రేగాటి నాగరాజు, దేవినేని పురుషోత్తం, ప్యారం కేశవానంద, బోదపాటి గోవిందు, జంగడి గోవిందు, పెద్దకోట్ల రాజేష్, రహంతుల్లా, వరప్రసాద్, నెట్టెం రాం బాబు, ఇంద్రావతి ఓబులేసు, వార్డు సభ్యులు రామాంజనేయులు తదితరులు పుష్పగుచ్ఛాలు అందించి ఘన స్వాగతం పలికారు. మంత్రి కేశవ్ కు శుభాకాంక్షలు తెలిపేందుకు నియోజకవర్గ నుంచే కాకుండా పక్క నియోజకవర్గాలు గుంతకల్, రాయదుర్గం, కళ్యాణదుర్గం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. తొలుత జిల్లా సరిహద్దు ప్రాంతం గుత్తి బాట సుంకలమ్మ గుడి వద్దకు చేరుకున్న మంత్రి పయ్యావుల అక్కడ కొలువైన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. అక్కడి నుంచి భారీ కాన్వాయ్ తో బయలుదేరిన ఆర్థిక శాఖ మంత్రి కి గుత్తి, పామిడి, కల్లూరు, అనంతపురం, కూడేరు ప్రధాన రోడ్డు మార్గాల్లో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున నీరాజనాలు పలికారు. అక్కడ



నుంచి ఉరవకొండకు చేరిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కు కూటమి నాయకులు, కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు. పట్టణంలోని కవిత హెూటల్ వరకు భారీ ప్రదర్శన చేపట్టారు. అక్కడ డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదుపరి అశేష జనవాహిని ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెదేపా నాయకులు ఎం. రామాంజనేయులు, చల్లా భగవాన్, కండక్టర్ తిమ్మప్ప, మాజీ ఎంపీటీసీ సుంకన్న, ఈడిగ జగదీష్, పాతపేట గోవిందు, శంకర్ సుదర్శన్, నిమ్మల ప్రసాద్, ఇంద్రావతి సుధాకర్, పెద్ద ముష్టూర్ రామకృష్ణ, ఓబులేసు, మాజీ ఎంపీటీసీ ప్యాపిలి నాగన్న, తాజుద్దీన్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# ఈద్-ఉల్-అధ్ హా ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న నగర మేయర్

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని ఈద్గా మసీదులో సోమవారం ఉదయం నిర్వహించిన ఈదుల్ ఆధ్ హ ప్రత్యేక ప్రార్థనల్లో నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం పాల్గొన్నారు. బక్రీదు పండుగని పురస్కరించుకొని నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రార్థనల అనంతరం మత పెద్దలు ముస్లింలతో ఆలింగణం చేసుకొని బక్రీదు పండుగ శుభాకాంక్షలు తెలియజేశా రు. కుల మతాలకు అతీతంగా బక్రీదు పండుగ వేడుకలను నిర్వహించుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

